# స్థాయి సంఘం ఎన్నికల బరిలో 20 మంది

**జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 2. :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికల బరిలో 20 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపా రు. స్థాయి సంఘం ఎన్నికల పోటీలకు 21 నామినేషన్లు దాఖలయ్యాయని, ఆగస్టు 2 మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసహరణ గడువు ఉన్నందున కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్ తన నామినేషన్ ను ఉపసంహరించు కున్నందున ఎన్నికల బరిలో 20 మంది సభ్యు లు పోటీలో ఉన్నట్లు కమిషనర్ తెలిపారు. ఆగస్టు 6 వ తేదీన స్థాయి సంఘం ఎన్నికలు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అదే రోజు ఫలితాలను ప్రకటి స్తామని కమిషనర్ తెలిపారు.


FORM- VIII
(See rule: 12)
LIST OF CONTESTING CANDIDATES
Election to Standing Committee, Greater Visakhapatnam Municipal Corporation

| Sl. No | Name of the Candidate | Sex | Address |
|---|---|---|---|
| 1 | Imran Mohammed | Male | Dr. No. 12-45-2/1, BC Road, New Gajuwaka, Visakhapatnam – 26. |
| 2 | Urukuti Ramachandrarao | Male | Dr. No. 8-13-17/1, Gokul nagar, Old Gajuwaka, Visakhapatnam – 26. |
| 3 | Karajada Venkata Naga Sashikala | Female | Dr. No. 49-53-20/6, Divya Sahithi Apartment, BS Layout, Seetammadhara, Visakhapatnam – 13. |
| 4 | Kodigudla Poornima | Female | Dr. No. 34-10-37, Dayas Street, Gnanapuram, Visakhapatnam – 530006. |
| 5 | Gedala (Bantubilli) Lavanya | Female | Dr No. 4-20-14/1, Dalai vari street, Pedawaltair, LB Colony, Visakhapatnam – 530017. |
| 6 | Gankala Kavitha | Female | Dr No. 50-0-14/10, South east layout, Flat No. LIG B 46/A, Resapuvanipalem, Visakhapatnam. |
| 7 | Gundapu Nageswara Rao | Male | Dr. No. 71-48-97, 3rd block-16, AKASC-Colony, Malkapuram, Visakhapatnam – 530011. |
| 8 | Dadi Venkata Rameswara Rao | Male | Dr No. 3-20/1, Kotthapalem, Gopalapatnam, Visakhapatnam – 530009. |
| 9 | Nakkella Lakshmi | Female | Dr. No. 2-4-41, Ramalayma veedhi, MVP Colony, Sector – 9, Visakhapatnam – 530017. |
| 10 | Neelima Konathala | Female | Dr No. 17-2-14, Karri Peddayya gari street, Sri Nookambika temple street, Gavarapalem, Anakapalli – 531002. |
| 11 | Palla Appala Konda | Female | Dr. No. 10-21-9/1, Pithani Street, Maharanipeta, Visakhapatnam – 02. |
| 12 | J Bhipin Kumar Jain | Male | Dr. No. 30-6-32, Bhanu street, Dabagardens, Visakhapatnam – 20. |
| 13 | Madamsetty Chinathalli | Female | Dr No. 1-56, China Thadi, Parawada, Visakhapatnam – 531019. |
| 14 | Molli Mutyalu | Male | Dr No. 2-101, Vedulla Narava post, Sabbavaram, Visakhapatnam – 530046. |
| 15 | Molli Hemalatha | Female | Dr No. 24-124, Main road, Botthavanipalem, Visakhapatnam – 530048. |
| 16 | Raparthi Triveni Vara Prasad Rao | Male | Dr No. 8-58, Naiduthota, Opp. Bharathi Kalyanamandapam, Vepagunta, Visakhapatnam - 530047. |
| 17 | Reyyi Venkata Ramana | Male | Dr. No. 39-22-28/4/3/A, SF-3, PVR Plaza, Kalinganagar, Madhurawada, Visakhapatnam – 07. |
| 18 | Routhu Srinivasu | Male | Dr No. 12-30, Vinayaka nagar, Parawada Mandalam, Lankelapalem, Visakhapatnam – 531019. |
| 19 | Sadi Padmavati (Padma Reddy) | Female | Dr. No. 51-2-3/12, Near MRO Office, Nakkavanipalem, Visakhapatnam – 530013. |
| 20 | Senapathi Vasantha | Female | Dr No. 10-150/5, Savitrinagar, Pendurthi Mandalam, Chinamushidiwada, Visakhapatnam – 531173. |

Note: The poll shall be taken on 06.08.2025 between 10.00 AM and 2.00 PM at the Polling Station (Meeting Hall, Main Office, GVMC, Visakhapatnam), as already notified.

Dated. 02.08.2025

Signature of the Commissioner


# పెన్ పవర్
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా


# కుట్రలు, కుతంత్రాలు చేయడంలో తండ్రీ

- **కొడుకులు ఒకర్ని మించి ఇంకొకరు పోటీ**
- **పోర్టుల నిర్మాణంతో బ్లూ ఎకానమీకి మేమే బీజం వేశాం**
- **అవినీతి సొమ్మును దాచుకోవడానికే సింగపూర్ పర్యటన**
- **మండిపడ్డ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్**
- **పెట్టుబడులు తెచ్చే సత్తాలేక ఈమెయిల్స్ అంటూ లోకేష్ కట్టుకథలు**
- **మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఫైర్**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 2 :**తన అవినీతి సొమ్మును దాచుకునేందుకే సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్‌లు సింగపూర్‌లో పర్యటించారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షు డు గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. విశాఖ నగర పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లా డుతూ తండ్రీకొడుకుల అవినీతి చరిత్రను చూసిన సింగపూర్ ప్రభుత్వమే రాష్ట్రానికి రావడానికి వెనుకంజ చేసిందని అన్నారు. తమ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు కంపెనీలు ఏపీకి రాకుండా వైయస్ఆర్‌సీపీ ఈ మెయిల్స్ రాస్తోందంటూ మంత్రి లోకేష్ మీడియా ముందు కట్టుకథలు చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ప్రభుత్వ అవినీతిపై ఈ మెయిల్స్ రాసింది టీడీపీకి చెందిన వీరాభిమానేని బయటపడ టంతో లోకేష్ సిగ్గుతో ముఖం చాటేస్తున్నాడని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే...

పెట్టుబడులు తీసుకురావడానికి సింగపూర్ పర్యటనకి వెళ్తున్నట్టు చెప్పుకున్న చంద్రబాబు, లోకేష్ రాష్ట్రానికి ఏం పెట్టుబడులు తెచ్చారు? దీనిపై ప్రజలకు సమాధానం చెప్పుకోలేక డైవర్ట్ చేసేందుకు రెండు రోజులుగా వైయస్ జగన్ మీద, గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం మీద మంత్రి లోకేష్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నా డు. అబద్దాలు చెప్పడం, కుట్రలు, కుతంత్రాలు చేయడంలో తండ్రీకొడుకులు ఒకర్ని మించి ఇంకొకరు పోటీ పడుతున్నారు. చంద్రబాబు ఏడాది పాలన చూసి, కూటమి నాయకులు చేస్తున్న దౌర్జన్యాలకు భయపడి పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం లేదు. ఏం ఆ విషయాన్ని చెప్పుకోలేక వైయస్ జగన్ విదేశీ కంపెనీలకు రాష్ట్రానికి వ్యతిరేకంగా ఈమెయిల్స్ రాయించాడంటూ లోకేష్ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నాడు. తీరా ఆరాతీస్తే మురళీకృష్ణ అనే టీడీపీకి చెందిన ఎన్నారై ఈమెయిల్స్ రాసినట్టు స్పష్టమైంది. దీనికి లోకేష్ ఏం సమాదానం చెబుతారు?సింగపూర్‌తో చంద్రబాబు అవినీతి బంధం 1995 నుంచి మా నాన్న గారికి సింగపూర్‌తో సంబంధాలున్నాయని నారా లోకేష్ నిన్న చెప్పిన మాటలనే మేం ఎప్పటి నుంచో చెబుతున్నాం. సీఎంగా ఇప్పటి వరకు చంద్రబాబు సింగపూర్‌కి 58 సార్లు వెళ్లాడు. మేం చెప్పేమాటలు నిజాలేనని ఇప్పుడు మంత్రి నారా లోకేష్ కూడా నిర్ధారించినట్టేగా? పెట్టుబడుల కోసం అని ఎల్లో మీడియా ప్రచారం చేస్తుంటే అది నిజమేనని ప్రజలు కూడా నమ్మారు. కానీ రాష్ట్రంలో సంపాదించిన అవినీతి సొమ్మును సింగపూర్‌లో పెట్టుబడులు పెట్టడానికే చంద్రబాబు ఈ 30 ఏళ్లలో 58సార్లు వెళ్లి వచ్చాడు. చంద్రబాబు, లోకేష్‌తోపాటు సింగపూర్ వెళ్లిన మంత్రులు నారాయణ, టీజీ భరత్ ఎక్కడా ఒక్క మాట కూడా మాట్లాడినట్టు కనిపించదు. వాళ్లు పేపర్లు మోయడానికి వెళ్లారా? ఎప్పుడైనా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని దావోస్‌కి కానీ, సింగపూర్‌కి కానీ తీసుకెళ్లారా ? ఎందుకు తీసుకెళ్లలేదు? మా హయాంలో జీఐఎస్, దావోస్ ఒప్పందాల గురించి స్పష్టంగా చెబుతాం. మీరు చెప్పగలరా? ఈ పర్యటనల్లో గూడుపుఠానీ ఏమిటో బయటపెట్టాలి. రాష్ట్ర సంపదను సింగపూర్ కంపెనీలకి దోచిపెట్టారు 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక సింగపూర్ పిచ్చి మరింత ముదిరిపోయింది. అమరావతి రాజధాని నిర్మాణంలో కేపిటల్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ను సింగపూర్ కన్సార్షియంకి అప్పగించి రూపాయి పెట్టుబడి పెట్టకుండానే 58 శాతం వాటాలిచ్చాడు. కానీ రూ.12 వేల కోట్లు నిధులు సమకూర్చే రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రం కేవలం 42 శాతం వాటాలు మాత్రమే దక్కేలా ఒప్పందాలు చేసుకున్నాడు. టర్నోవర్‌లో సింగపూర్ కంపెనీకి 91.50 శాతం రాష్ట్ర ప్రభుత్వానికి కేవలం 8.50 శాతం వాటా ఇచ్చారు. ఇంతకన్నా మోసం ఇంకెక్కడైనా ఉంటుందా? దీనిపై చర్చకు చంద్రబాబు, లోకేష్ సిద్ధమా? అవినీతి కేసులో అరెస్టయి జైలు జీవితం గడిపిన సింగపూర్ మాజీ మంత్రి ఈశ్వరన్ తో చంద్రబాబుకి సంబంధాలున్న మాట వాస్తవమా కాదా? సింగపూర్‌లో చంద్రబాబు ఇచ్చిన ప్రజంటేషన్‌లో రాష్ట్రంలో తుది నిర్మాణ దశలో ఉన్న రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం పోర్టులు, అదానీ డేటా సెంటర్ ఏర్పాటు అన్నీ కూడా వైయస్సా ర్సీపీ హయాంలోనే ప్రారంభమైన మాట వాస్తవమా కాదా? రామాయపట్నం 90 శాతం, మూలపేట 70 శాతం, మచిలీపట్నం 50 శాతం పనులు వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేశాం. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ కంపెనీ రావడానికి కారణం కూడా వైయస్ జగన్ దావోస్‌లో చేసిన చర్చల ఫలితమే.. ఇవన్నీ వైయస్సార్సీపీ హయాంలోనే రాష్ట్రంలో ఏర్పాటైనవే. వాటిని మీ ఘనతగా చెప్పుకోవడం సిగ్గుచేటు. గడిచిన 30 ఏళ్లలో 15 ఏళ్లపాటు రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉంటే ఏరోజైనా రాష్ట్రం బాగోగులు పట్టించుకున్నారా? పోర్టుల నిర్మాణంతో బ్లూ ఎకానమీకి మేమే బీజం వేశాం రాష్ట్రానికి సుదీర్ఘమైన తీరప్రాంతం ఉంటే అభివృద్ధి చేయాలని ఏరోజైనా చంద్రబాబు ఆలోచించా రా? పోర్టుల నిర్మాణం గురించి ఒక్క ఆలోచన చేశారా? చంద్రబాబు చెప్పుకుంటున్నా బ్లూ ఎకానమీకి బీజం పడింది వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలోనే. బ్లూ ఎకానమీని అభివృద్ధి చేసేలా తీరప్రాంతంలో పోర్టులు, భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మా పాలనలోనే వచ్చాయి. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకి మే 3, 2023లో మా హయాంలోనే శంకుస్థాపన చేసి శరవేగంగా పనులు చేశాం కాబట్టే మరో ఆరు నెలల్లో పూర్తికావొస్తోంది. ఐటీ కంపెనీల పేరుతో రియల్ ఎస్టేట్ చేసుకోవాలన్న తాపత్రయం తప్ప అభివృద్ధి గురించి పట్టించుకున్నదాఖలాలు లేవు. రియల్ ఎస్టేట్ సంస్థలకు విశాఖలోని విలువైన భూములు కట్టబెట్టేశారు. పేరున్న ఐటీ కంపెనీలను ముందు పెట్టి ముసుగులో సత్వా, కపిల్, లులు, ఉర్సా వంటి కంపెనీల పేరుతో తన తాబేదార్లకు విశాఖ భూములను దోచిపెడుతున్నాడు. విశాఖలో వేల కోట్ల విలువైన భూములను లులుకి 99 ఏళ్లకు చదరపు అడుగు రూపాయిన్నరకి కట్టబెట్టడాన్ని ప్రజలెవరూ అంగీకరించడం లేదు. భారతదేశంలో ఎక్కడైనా లులు సంస్థకు ఇలా అప్పనంగా భూములు కేటాయించడం జరిగిందా, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఏం సమాధానం చెబుతారు స్టీల్ ప్లాంట్ కి సంబంధించి పెట్టుబడుల ఉపసంహరణపై మా ఎంపీ వైవీ సుబ్బారెడ్డి పార్లమెంట్‌లో ప్రశ్న అడిగితే దాని మీద వెనక్కి తగ్గడం లేదని, ప్రైవేటీకరణకి కట్టుబడి ఉన్నామని కేంద్రం సమాధానమిచ్చింది. 2021లో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్రం నిర్ణయం తీసుకుంటే 2024 వరకు మేం అధికారంలో ఉన్నంతకాలం ప్రైవేటీకరణ జరగకుండా అడ్డుకున్న ఘనత వైయస్ జగన్‌కే దక్కుతుంది. మొన్ననే కాంట్రాక్ట్ బేసిస్‌లో పనిచేసే 5200 మందిని స్టీల్ ప్లాంట్ తొలగించింది. ఉద్యోగం పోయిందనే బాధలో నిన్న ఒక స్టీల్ ప్లాంట్ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది. ఒకపక్క ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలిస్తామంటారు.. ఇంకో పక్క వరుసపెట్టి ఉద్యోగాలు పీకిపారేస్తున్నారు

ఈ సమావేశంలో మాజీ శాసన సభ్యులు చింత లపూడి వెంకట రామయ్య , పార్టీ కార్యాలయం పర్యవేక్షులు రవి రెడ్డి, పార్టీ ముఖ్య నాయు కులు గండి రవి , వీసం రామ కృష్ణ , దొడ్డి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర చరిత్రలో మరిచిపోలేని పథకం అన్నదాత సుఖీభవ






- **2047 ఏ విజన్ ప్రణాళికకు అనుగుణంగా**
- **స్వర్ణాంధ్ర సాధన దిశగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు**
- **జిల్లా స్థాయి కార్యక్రమంలో ఇన్చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి**
- **పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, కోన తాతారావు, కలెక్టర్ హరేంధిర ప్రసాద్**
- **జిల్లాలో 18,573 మంది రైతులకురూ.12.9065 కోట్ల పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధుల విడుదల**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, ఆగస్టు 02 :**2047 ఏ విజన్ ప్రణాళికకు అనుగుణంగా స్వర్ణాంధ్ర సాధన దిశగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలవు తున్నాయని, దానిలో భాగమే అన్నదాత సుఖీభవ అని జిల్లా ఇన్ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఇదొక చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుందని పేర్కొన్నా రు. రైతుల సంక్షేమం, పెట్టుబడుల దృష్ట్యా అమలు చేస్తున్న ఈ పథకం వల్ల విశాఖపట్టణం జిల్లాలో 18,573 మంది లబ్ధి పొందుతున్నారని, రూ.12.9065 కోట్ల ప్రయోజనం కలుగుతుందని వివరించారు. గాజువాక నియోజకవర్గం నుంచి 577 మంది రైతులకు లబ్ధి చేకూరిందని గుర్తు చేశారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ మొదటి విడత నిధుల విడుదల జిల్లాస్థాయి కార్యక్రమం గాజువాక తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభు త్వంలో సంక్షేమాన్ని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని ఉద్ఘాటించారు. 2047 స్వర్ణాంధ్ర సాధనకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని, చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. విశాఖ అంటే పీఎం, సీఎం, డిప్యూటీ సీఎంలతో పాటు నాకు కూడా ప్రత్యేక అభిమానం అని మంత్రి గుర్తు చేశారు. ప్రత్యేక జీవోలు తీసుకురావటం ద్వారా భూముల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అభివృద్ధి కాంక్షించి, యువతకు ఉద్యోగాలు, ఉపాధిని ఉద్దేశించి పరిశ్రమలకు, కంపెనీలకు భూ కేటాయింపులు జరుగుతున్నా యని స్పష్టం చేశారు. సీఆర్జెడ్ ఆక్రమణలపై దృష్టి సారించి ప్రత్యేక చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే, ఉత్తర ఎమ్మెల్యే, డీసీసీబీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ లతో కలిసి రైతులకు రూ.12.9065 కోట్ల విలువ కలిగిన మెగా చెక్కును రైతులకు అందజేశారు.

ఇచ్చిన ప్రతి హామీనీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది : పల్లా శ్రీనివాస రావు,గాజువాకలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం నిర్వహించటం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఇచ్చిన ప్రతి హామీనీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేశామని గుర్తు చేశారు. అర్బన్ ప్రాంతంలో కూడా వినూత్న రీతిలో ఫలాలను అందించే పంటలను (పెరటి మొక్కల రూపంలో) సాగు చేయాలని హితవు పలికారు. ఉద్యాన పంటలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, పట్టణ వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కేవలం పథకాలు వస్తున్నాయని కాకుండా... లక్ష్యంతో వ్యవసాయాన్ని చేయాలని ఎమ్మెల్యే అన్నారు. నిజమైన లబ్ధిదారులకు ఫలాలు అందేలా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్వర్ణాంధ్ర సాధన దిశగా పయనిస్తున్నామని, త్వరలోనే ఆ కల సాకారమవుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. సంపదను సృష్టించే విధంగా వినూత్న రీతిలో పథకాలు అమలవుతున్నాయన్నారు. పెట్టుబడులు రాకుండా కొంతమంది ఇతర దేశాల కంపెనీలకు తప్పుడు మెయిల్స్ పెట్టడం శోచనీయమన్నా రు. ధనార్జనే లక్ష్యంగా కొంతమంది మద్యం వ్యాపారం చేశారని, దానివల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బదిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం... మానవత్వంతో పని చేస్తోందని గుర్తు చేశారు.

పథకాల వల్ల పేదలకు, రైతులకు లబ్ది విష్ణుకుమార్ రాజు ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల వల్ల పేదలకు, రైతులకు లబ్ధి చేకూరు తుందని అన్నారు. ఇన్చార్జి మంత్రికి విశాఖప ట్నం అంటే ప్రత్యేక అభిమానం.చాలా కార్య క్రమాల్లో భాగస్వామ్యం అవుతారు.అన్ని విషయాలపై సమీక్షిస్తారని గుర్తు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఐక్యతను చాటి చెప్పింద న్నారు. కేంద్రం అందిస్తున్న రూ.6,000కి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.14,000 కలిపి అందిస్తోందని గుర్తు చేశారు. రాష్ట్రంలో నేడు 3,174 కోట్ల నిధులను తొలి విడతగా రైతుల ఖాతాల్లో జమ చేయటం హర్షణీయమన్నారు. లిక్కర్ స్కాం ద్వారా ప్రజల నిధులను కొంత మంది దోచుకున్నారు. వారికి శిక్ష తప్పదని ఎమ్మెల్యే అన్నారు.

కూటమి సర్కారులో సుపరిపాలన అందుతోంది : డీసీసీబీ ఛైర్మన్‌లి

అనంతరం డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు మాట్లాడుతూ కూటమి సర్కారులో ప్రజలకు సుపరిపాలన అందుతోందని, అభివృద్ధి సంక్షేమ పథకాలు చక్కగా అమలవుతున్నాయని పేర్కొ న్నారు. ఇది మంచి ప్రభుత్వం, పీఎం కిసాన్ (6,000), అన్నదాత సుఖీభవ(14,000) కలిపి మొత్తం రూ.20,000 ఏడాదికి అందించటం అభినందనీయం అని అన్నారు.

రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడుతుంద జిల్లా కలెక్టర్

ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ పథకాల కింద మొత్తం 18,573 మంది రైతులు లబ్ధిపొందారని తెలిపారు. వారిలో 18,100 మందికి పీఎం కిసాన్ వచ్చిందన్నారు. మిగిలిన 473 మందికి రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీ భవ అందించిందని గుర్తు చేశారు. జిల్లాలోని రైతులకు అందుతున్న రూ.12.9065 కోట్ల సాయం నేరుగా వారిగా ఖాతాల్లో జమ అవు తుందని పేర్కొన్నారు. విత్తనాలు, ఎరువులు, పెట్టుబడులకు ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. పీఎం కిసాన్ తో కలిపి ఏడాదికి రూ.20,000 అందుతాయని వివరించారు. అన్నదాత సుఖీభవతో పాటు పొలం బడి ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలవుతున్నాయని, వాటి వల్ల పేదరికం పోవటమే కాకుండా.. 2047 స్వర్ణాంధ్ర సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే తలసరి ఆదాయంలో మొదటి స్థానంలో ఉన్న విశాఖ ఇలాంటి రైతు సంక్షేమ పథకాల వల్ల మరింత పురోగతి సాధిస్తుందని కలెక్టర్ అన్నారు.



ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ నల్లి గోవింద రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అప్పలస్వామి, సహాయ సంచాలకురాలు, మం డల వ్యవసాయ అధికారిణి, స్థానిక తహశీల్దార్ శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# 12 వ వార్డు నెహ్రూ నగర్ లో చౌకధరల దుకాణం





● ప్రారంభించిన: ఎమ్మెల్యే వెలగపూడి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు2:** జీవీఎంసీ12 వార్డు సెక్టర్ 3 లీలా సుందరయ్య నగర్,దుర్గా నగర్ మరియు నెహ్రూ నగర్ గ్రామాల ప్రజలుకు చౌక ధరల దుకాణం అందుబాటులోకి తీసుకువచ్చి ప్రారంభించిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు.ప్రతి ఇంటికి రేషన్ సరఫరా నిలిపివేసిన అనంతరం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చేందుకు చౌక ధరల దుకాణాల సవరణ ప్రక్రియ ప్రారంభించింది దానిలో భాగంగానే స్థానిక ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లి రేషన్ సరుకులను తీసుకునే సమయంలో పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు స్థానిక ప్రజల అభ్యర్థనలు మేరకు నెహ్రూ నగర్ లో చౌక ధరల దుకాణం ప్రారంభించడం జరిగిందని.గతంలో టి ఐ సి పాయింట్ ప్రాంతం అలాగే 11వ వార్డులో ముస్తఫా కాలనీ, బాలాజీ నగర్, డ్రైవర్స్ కాలనీ ప్రాంతాలకువెళ్లి రేషను తీసుకురావడానికి ప్రజలు నానాఇబ్బంది పడుతుండే వారని.ఈ విషయాన్ని విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు.ద్వారా స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుకు తెలుపుగా వెంటనే స్పందించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ షాపు మార్పుచేయడం జరిగిందని, ఇందులో భాగంగా డిపో నెంబర్ 221 సెక్టర్ 3 లో మ్యాపింగ్ అయ్యిందని వెంటనే 221 డిపోను సెక్టార్ 3 లో ఏర్పాటు చేసుకోవాలని డిపో డీలర్ ను ఆదేశించడం జరిగిందని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసిరావు. మాట్లాడుతూ సెక్టార్ 3 ప్రజల యొక్క చిరకాల కోరిక కూటమి ప్రభుత్వంలో నెరవేర్చడం జరిగిందన్నారు.కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు గాడి సత్యం, విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు,వార్డు ఉపాధ్యక్షులు గోపాల్, నెహ్రూ నగర్ అధ్యక్షులు శీరెడ్డి అప్పారావు.రవి,బాల, నాగరాజు, తిమోతి. బసవదేముళ్లు, పందిరి నర్సింగు, రాపర్తి గణపతి, గోపల్లి రామకృష్ణ, శంకర్రావు. మల్లేశ్వరరావు,ఈశ్వరరావు .సాగర్,దాసు, షారోని,లక్ష్మి మూడడ్ల రమ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు లేని పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించండి

● మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన ఎంపీపీ బోయిన కుమారి



**గూడెం కొత్త వీధి పెన్ పవర్ ఆగస్టు 2:**అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గూడెం కొత్త వీధి మండలంలో 31 పాఠశాలలకు ఉపాధ్యాయులు నియమించలేదని దీనివలన ఆ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు లేక చదువుకోటానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గూడెం కొత్త వీధి ఎంపీపీ బోయిన కుమారి శుక్రవారం అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో జరిగిన మీకోసం కార్యక్రమంలో అల్లూరి జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేయడం జరిగింది.గూడెం కొత్తవీధి మండలంలోని గుమ్మిరేవుల సర్పంచ్ కమలమ్మ ఎంపీపీ బోయిన కుమారి పాడేరు వెళ్లి ఉపాధ్యాయుల నియామకంపై ఫిర్యాదు చేశారు. మండలంలోని అత్యధిక శాతం పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం జరగకపోవడం వలన ఆ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులు సరైన విద్య అందటం లేదని దీనివలన తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని,ఈ విషయంపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుని వెనువెంటనే పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించాలని లేదా ఆ పాఠశాలలకు ప్రత్యేక వాలంటీరులైన నియమించి విద్యార్థిని విద్యార్థులకు విద్యా బోధన జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బోయినకుమారి కోరారు.

# వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గా చొక్కర శేఖర్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం ఆగస్టు 2:** వైఎస్ఆర్సిపి జిల్లా రాష్ట్ర పరిధిలో వివిధ విభాగాల అనుబంధ కమిటీలను పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో పార్టీ అధిష్టానం శుక్రవారం అభ్యర్థులను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.విశాఖ తూర్పు నియోజకవర్గం 12 వ వార్డు నుండి పార్టీ సీనియర్ నాయకుడు చొక్కర శేఖరును బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గా అధిష్టానం నియమించింది.

# వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ





**గాజువాక : పెన్ పవర్ , ఆగస్టు 02:**జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు చేతులు మీదుగా అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసి స్వామి వారి దీక్ష చేసినవారికి స్వామివారి నిదర్శనం ఉంటుందని అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి శ్రీనివాసా ఆచార్యులు, తాతాచార్యులు పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. శ్రావణమాసం లక్ష్మీదేవి పూజ కార్యక్రమంలో పాల్గొనే భక్తులు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసిందిగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో పెంటకోట రాజు, కె. జానకి, సత్యవతి, హిమజ, చిట్టెమ్మ, చిన్నమ్మలు, ప్రభావతి, స్వాతి, పద్మ, కె. నాగమణి, డి.కనకదుర్గ, ఏ.లీల, ఎన్.రూపాదేవి, ఎన్ .పైడితల్లి, కర్రి భవాని, కాంతమ్మ, ఆర్ .లత, కుమారి ఆలయ సేవకులు ఆలయ పోషకులు భక్తులు పాల్గొన్నారు.

# సూపరిపాలనలో తొలి అడుగు ఘనంగా నిర్వహణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు2:**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం భాగంగా శుక్రవారం అల్లూరు సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలంలోని దేవరాపల్లి పంచాయతీ, సాగులు, లక్కవరం, పెద్దపాడు, ఈత రెబ్బలు, మల్లీ, ఖర్చులు, తోకచిలక గ్రామాలలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు ఆధ్వర్యం వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 77 ప్రాజెక్టుల పునరుద్ధరణలో భాగంగా పోలవరం ప్రాజెక్టు, అమరావతి, స్టీల్ ప్లాంట్, ఫిషింగ్ హార్బర్లు, వ్యవసాయ సబ్సిడీలు మొదలైన ప్రధాన అంశాలపై ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. మొత్తం 9.34 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరినట్లు, 8.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించబడినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కుమారి, వైస్ సర్పంచ్ గుమ్మడి రాజబాబు, మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# నల్లబిల్లి జలపాతంలో జారిపడి యువకుడు మృతి







**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్ట్ 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ నల్లబిల్లి గ్రామంలోని జలపాతంలో పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది.చింతపల్లికి చెందిన కంచర్ల అరవింద్(20) తన స్నేహితులైన సిరీస్ పల్లి కార్తీక్, విక్రమంతి హరీష్, మాతే మోహన్ రావు లతో కలిసి నల్లబెల్లి జలపాతానికి వెళ్లారు.ప్రమాదవశాత్తు జలపాతంలో జారిపడి మృతి చెందాడని స్థానికులు తెలిపారు. మృతిచెందిన అరవింద్ పార్థివ దేహాన్ని స్థానిక గ్రామస్తుడు జలపాతం లోకి దిగి వెలికి తీశారు. గూడెం కొత్త వీధి ఎస్సై అప్పలసూరి సంఘటనా స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనను గురించి ఆరా తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అరవింద్ మృతితో చింతపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# మతిస్థిమితం కోల్పోయి తప్పిపోయిన తల్లి

● పి ఎం పాలెం పోలీస్ రెడ్ క్రాస్ సహకారం కొడుకు చెంతకు చేరిన తల్లి





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 2:** మతిస్థిమితం లేక దారి తప్పి తిరుగుతున్న విజయనగరం జిల్లా కొమరాడ గ్రామానికి చెందిన అసిరమ్మ గత నెల 27 న మధురవాడలో తన కుమారుని ఇంటి నుండి బయటకు వచ్చి దారి తెలియక తప్పిపోయి తిరుగుతున్న ఆమెను పీఎం పాలెం పోలీసులు గుర్తించి నగరంలో గల రెడ్ క్రాస్ సొసైటీ కి సమాచారం అందించారు. రెడ్ క్రాస్ సిబ్బంది పోలీసుల సహకారంతో పెందుర్తిలో గల ఓల్డ్ ఏజ్ కు తరలించారు. తల్లి కనిపించడం లేదంటూ తన తల్లికి మతిస్థిమితం లేదని పీఎం పాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

విషయం తెలుసుకున్న పోలీసులు తన తల్లి క్షేమంగానే ఉందని పెందుర్తిలో ఓల్డ్ ఏజ్ హెూమ్ ఉంచడం జరిగిందని అతని తీసుకుని వెళ్లి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆమె కుమారుని నరసయ్య వివరాలు సేకరించి తల్లిని అతనికి అప్పగించారు.

తన తల్లి క్షేమంగా తన వద్దకు చేర్చినందుకు పీఎం పాలెం పోలీస్ సిబ్బందికి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు అతను కృతజ్ఞతలు తెలియజేశారు.

# సెయింట్ జోసెఫ్ కాలేజీ ఫర్ ఉమెన్స్ లో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు

● సెయింట్ జోసెఫ్ కాలేజీ ఫర్ ఉమెన్ ఏఐసీయుఎఫ్ రేంజర్స్ ద్వారా బ్రెస్ట్ ఫీడింగ్ అవగాహన కార్యక్రమం







**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం ఆగస్టు2:** ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలలో భాగంగా నగరంలో గల సెయింట్ జోసెఫ్ కాలేజీ ఫర్ ఉమెన్స్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు అవగాహన కార్యక్రమాన్ని ఏఐసీయూఎఫ్ రేంజర్స్ అమెజాన్ ఇండియా, భారత్ మానవ హక్కుల మండలి రాష్ట్ర మహిళా కార్యదర్శి తల్లిపాలు ఇవ్వడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఏఐసీయూఎఫ్ విద్యార్థులను మహిళలు తల్లిపాలు ప్రాముఖ్యతను వివరిస్తూ,తల్లి పాలు ఇవ్వాలని సంకేతాలను తెలియపరచి వారిని ప్రోత్సహిస్తూ అందమైన స్కిట్ అనంతరం పోస్టర్ల రూపంలో తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ చాటి చెప్పారు. ఆధ్వర్యంలో నిర్వహించారు. తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొని అవగాహన కల్పించిన మహిళలకు విద్యార్థులకు పాఠం లో పాల్గొన్న వారందరికీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ అనుపమా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అంగన్వాడి ద్వారా 35 మంది గర్భిణీ స్త్రీలు పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారం పంపిణీ,అమెజాన్ ఇండియా పిల్లలకుకిట్లనుపంపిణీచేశారు.

కార్యక్రమంలో శ్రీపూర్ణానంద్. డాక్టర్ హరిణి.డాక్టర్ పల్లవి. డాక్టర్ కోటేశ్వరరావు.డాక్టర్ మౌసామీ.తదితరులు పాల్గొన్నారు

# ఆగస్టు 4న ఘనంగా ఎస్.జి. టాక్స్ తెలుగు యూట్యూబ్ ఛానల్ ప్రారంభోత్సవం.







ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు పంచకర్ల ,బండారు.
ఛానల్ వ్యవస్థాపకులు పైల శ్రీను.

**పరవాడ(పెన్ పవర్): ఆగస్టు 2:** సరికొత్త ఆలోచన విధానాలతో సామాజిక అంశాలతో కూడిన ఎస్.జి. టాక్స్ తెలుగు యూట్యూబ్ ఛానల్ ను ఈనెల 4వ తేదీ అనగా సోమవారం ఘనంగా ప్రారంభోత్సవం చేస్తున్నట్లు ఛానల్ వ్యవస్థాపకులు పైల శ్రీను, మేనేజింగ్ డైరెక్టర్ బండారు సోమునాయుడు శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు . పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, మాజీ మంత్రి మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన యూట్యూబ్ ఛానల్ ను ప్రారంభిస్తారని తెలిపారు. విద్యా, వైద్య, ఆరోగ్యం, ఆధ్యాత్మిక%శీ%, పర్యాటక, చారిత్రక, వినోదం, ప్రతిభ, సామాజిక సేవ, కలలు, రాజకీయ, ప్రాంతీయ, క్రీడలు, పారిశ్రామిక, కార్మిక, ఖగోళ అంశాలతో కూడిన అంశాలపై సరికొత్త ఆవిష్కరణలతో యూట్యూబ్ ఛానల్ లో ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. ప్రేక్షకులకు సరికొత్త విషయాలు అందించాలనే ఉద్దేశంతో యూట్యూబ్ ఛానల్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పరవాడ సబ్ స్టేషన్ నుండి వెన్నెల పాలెం వెళ్లే రహదారిలో ఉన్న జగనన్న కాలనీలో యూట్యూబ్ ఛానల్ ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

# 11వ వార్డు లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పంపిణీ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 2:**విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు 11వ వార్డులో "ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్"లు మరియు కొత్త పెన్షన్లు సచివాలయం సిబ్బంది, సి.ఓ. అరుణ్ కుమార్ ,తో వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు,వార్డు ఇంచార్జ్ అచ్యుత్ రావు ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు.సచివాలయం సిబ్బంది బదిలీల కారణంగా పలు ప్రాంతాలలో పంపిణీ పెన్షన్లు కంపెనీలో జాబ్ కలిగిన రెండవ రోజుకూడా శత శాతం పెన్షన్లు పంపిణీ జరిగింది. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఎం. కృష్ణంరాజు, ఎం.అప్పారావు,మంగరాజు, సింహాద్రి శేఖర్, శ్రీను, సి.హెచ్. ఆదినారాయణ రాజు, కిషోర్ చిన్నారావు, కొల్లి ఎర్రాజీ రావు, అప్పారావు,పిట్ట దేవుడు, మహిళలు మజ్జి లక్ష్మి,లలిత, జ్యోతిర్మయి,మంగ, తదితరులు పాల్గొన్నారు,

# భూ కబ్జాదారుల నుండి మమ్మల్ని రక్షించండి

- మాకు ప్రాణ రక్షణ కల్పించాలంటూ హెూం శాఖ మంత్రి నివాసం ముందు ఆందోళన
- మాకు ప్రాణరక్షణ కల్పించాలంటూ భార్య భర్తల ఆవేదన



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, ఆగస్టు 02** :విశాఖపట్నం ఎం.వి.పి. కాలనీ లోని హెూమ్ శాఖామంత్రి వంగలపూడి అనిత నివాసం వద్ద సూరీ శెట్టి మల్లేష్ అరుణ్ కుమారి దంపతులు శనివారం కొందరి వైసిపి నాయకులు వలన ప్రాణభయం ఉందని వెంటనే మాకు ప్రాణ రక్షణ కల్పించాలంటూ ఆవేదన వెల్లబుచ్చారు. మాకు అచ్చుతాపురం మండలం హరిపాలెం ప్రాంతాములో 2012 లో 133 చదరపు గజాలు స్థలము కొనుగోలు చేశానని అయితే ఆ స్థలం లో ఇటీవల కాలంలో కొందరు వైసిపి నాయ కులు సరగడం ప్రసాద్ శరణం సన్యాసినాయు డు,సరగడం రామప్పలనాయుడు కంచి వేసి స్థలాన్ని కబ్జా చేశారని అడగడానికి వెళ్తే తమపై తప్పుడు కేసులు పెట్టి పోలీసులతో కుమ్మక్క యి మమ్మల్ని బెదిరించడమే కాకుండా మాపై దౌర్జన్యం చేస్తున్నారని అన్నారు. అయితే ఈ ముగ్గురు వ్యక్తులు తరచుగా భూకబ్జాలు చేస్తూ ప్రాంతంలో అందర్నీ భయభ్రాంతులను కొలుపు తూ రౌడీయిజం చేస్తున్నారని అన్నారు. ఇదే విషయమే విశాఖ జిల్లా కలెక్టర్కు స్థానిక పోలీస్ కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేశామని అయి నా కూడా ఫలితం లేకుండా పోయిందని, నేను ఉపాధి రీత్యా ఉపాధి అవకాశాలు లేక ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నానని అయితే కోర్ట్ కెళ్ళి కోర్ట్ ఫీజులు కట్టుకోలేని స్థితిలో ఉన్నానని, మేము హెూం శాఖ మంత్రి వంగల పూడి అనిత ను శనివారం కలిసేందుకు వచ్చామని తెలిపారు. అయితే క్రమంలో హెూం శాఖ మంత్రి ఇతర ప్రాంతంలో పర్యటనలో ఉండడం తో స్థానిక పోలీసులు వారి వివరాలు నమోదు చేసుకున్నారు. సూరీ శెట్టి మల్లేష్ అరుణ్ కుమారి దంపతులకు మద్దతుగా నిలిచిన ఇండియన్ మహిళా ఫౌండేషన్ అధ్యక్షురాలు జివి ఎల్ పద్మ..సభ్యులు, ఆంధ్రప్రదేశ్ హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఇంటి ముందు తమకు న్యాయం చేయాలంటూ వచ్చిన సూరిశెట్టి మల్లేష్ అరుణకుమారి దంపతులకు ఇండియన్ మహిళా ఫౌండేషన్ అధ్యక్షురాలు జివి ఎల్ పద్మ మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈరోజు వైసీపీ నాయకుల రౌడీయిజం భూకబ్జాలు తరచుగా ఎక్కువయ్యా యని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అప్పటినుంచి ఈ తరహా సంఘటనలు జరగకుండా హెూం శాఖ మంత్రి ఎప్పటికప్పుడు సమీక్షలు జరుగుతున్నప్పటికీ కూడా ఇంకా కొన్ని ప్రాంతాలలో ఇతరహా సంఘటనలు జరగ డం బాధాకరమన్నారు. మల్లేష్ అరుణకు మారి దంపతులకు న్యాయం జరిగే వరకూ మేము మద్దతుగా నిలుస్తామని అన్నారు

## గాంధీనగర్ అంగన్వాడి సెంటర్లో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 2**: ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా తూర్పు నియోజకవర్గం 11వ వార్డు గాంధీనగర్ అంగన్వాడి సెంటర్లో ఈనెల ఒకటి నుండి ఏడో తారీకు వరకు ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు మహిళలకు తల్లిపాలు వాటి ప్రాముఖ్యత వివరిస్తూ అవగాహన కార్యక్రమాలునిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా ఐసిడిఎస్ సిపిడిఓ నీలిమ.ఏ సి డి పి ఒ శ్రీలత సూపర్వైజర్ విన్నిస్సా. పాల్గొని గర్భిణీ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు బాలింతలు తల్లిపాలు విషయంలో తీసుకోవలసిన మెలుకువలు జాగ్రత్తలు వివరిస్తూ తల్లిపాలు ప్రాముఖ్యతను తెలియజేశారు తల్లి బిడ్డకు కాన్పునిచ్చిన మొదటి ఆరు నెలల కాలంలో పిల్లలకు తల్లిపాలు త్రాగిపించడంవలన కలిగే ప్రయోజనాలను,పిల్లలలో రోగ నిరోధక శక్తి పెరిగే విధానాన్ని, మరి ముఖ్యంగా తల్లిపాలు పిల్లలకు ఇవ్వడం వల్ల తల్లి కి కలిగే ప్రయోజనాలు,తల్లికి బిడ్డకు మధ్య సత్సంబంధాలు మెరుగుపడతాయని,పాలు ఇచ్చే తల్లులు ఆరోగ్యం మెరుగుపడుతుందని అదే సమయంలో తల్లులు తీసుకోవలసిన పౌష్టిక ఆహారం బాలింతలు తీసుకోవలసిన పౌష్టిక ఆహారం,గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పౌష్టికాహారం పై అనేక విషయాలు ప్రస్తావిస్తూ పలు సూచనలు చేశారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో ఇస్తున్న పౌష్టిక ఆహారాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పిల్లలకు పౌష్టికాహారలోపం బారిన పడకుండా పౌష్టికాహారం అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో బాలింతలు గర్భిణీ స్త్రీలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## 87వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలన..





**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 02** మహావిశాఖ నగరపాలక సంస్థ 87వ వార్డ్ పరిధి జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర కార్యదర్శి, వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం పరిశీలించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్ష్మీపురం గ్రామ ప్రజలు సామాజిక భవనం చుట్టూ ప్రహరీ అవసరమని తన వద్దకు నివేదిక సమర్పించగా గత నెలలో సంబంధిత పనులుకోసం శంకుస్థాపన జరిగాయని ఇప్పుడు ఆ పనులు ప్రారంభమయ్యాయని నాణ్యత పట్ల రాజీ పడకుండా పనులు పూర్తయ్య విధంగా చూడాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బెల్లంకొండ రాజన్ రాజు, సెక్రెటరీ పట్టా ప్రకాష్, తుట్టా పైడిరాజు, సచివాలయం సిబ్బంది మహాలక్ష్మి, వర్క్



ఇన్స్పెక్టర్ నాయుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కెందుగూడ పాఠశాల భవనాన్ని నిర్మించిన పీపుల్స్ చారిటబుల్ ట్రస్ట్

**కెందుగూడ నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి.**





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 02.**అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల కుమడ పంచాయతీ, కెందుగూడలో
పీపుల్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్మించిన నూతన పాఠశాల భవనమును మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణ మూర్తి శనివారం ప్రారంభించారు. పాఠశాల భవన ప్రారంభానికి పీపుల్స్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి అప్పారావు పాల్గొని మాట్లాడుతూ.. పీపుల్స్ చారిటబుల్ ట్రస్ట్ కాకినాడ ద్వారా గత 12 సంవత్సరాలుగా 400 మందికి పైగా సభ్యుల సహకారంతో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. గత సంవత్సరం ఎంపీపీఎస్ కెందుగూడ పాఠశాలలో భవనం లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వివిధ పత్రికలో వచ్చిన వార్త కథనాలను చూసి ట్రస్ట్ తరుపున ఏదోకటి చెయ్యాలని నిర్ణయించమన్నారు. తరువాత ట్రస్ట్ సభ్యులు కెందుగూడ పాఠశాలను తనిఖీ చేసి 50 వేల రూపాయలతో ఏదోకటి చెయ్యాలని అనుకున్నామని, కాకపోతే అనుకున్న నిధులు ఏమాత్రం సరిపోవు అని తెలియడంతో నిధులు సేకరించడం మొదలు పెట్టామన్నారు. మా క్యాంపెయిన్ చూసి కాకినాడ వాస్తవ్యులు చాగంటి వెంకట వారి తల్లి పేరు మీద 1,50,000 రూపాయలు, కడప కు చెందిన కేతవరపు రవికిషోర్ 25వేలు రూపాయలు, హైదరాబాద్ చెందిన కీ. శే. మద్దిరాల అగస్టిన్ పేరు మీద 10వేలు రూపాయలు వారి కుటుంబ సభ్యులు అందించరని తెలిపారు. తదుపరి పీపుల్స్ చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు తరుపున 50వేల రూపాయలతో మొత్తంగా కలిపి 2,35,000 రూపాయలు నిధుల సహకారంతో కెందుగూడ పాఠశాల నూతన భవనాన్ని నిర్మించడం జరిగింది అన్నారు. తదనంతరం మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి మాట్లాడుతూ.. పాఠశాల నూతన భవనం నిర్మాణానికి నిధులు కేటాయించి నూతన పాఠశాల భవన నిర్మాణానికి పూర్తి సహకరించిన పీపుల్స్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులకు, దాతలు చాగంటి వెంకట రాజు కి, కేతవరపు రవికిషోర్ కి, మద్దిరాల స్వాతి కి, పాఠశాల ఉపాధ్యాయురాలు గ్లోరి కి, పాఠశాల విద్యా వాలంటీర్ నవీన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ప్రయోజకులు అవ్వాలని, విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరాలని ఆకాంక్షించారు. పాఠశాల భవన నిర్మాణంనకు సహకరించిన గ్రామస్తులులకు కృతజ్ఞతలు ఆయన తెలియజేశారు. అంతకు ముందు జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేసి ఎంఈఓ కృష్ణ మూర్తి పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు అనిత, సింహాద్రి, సీఆర్పీలు సురేష్, సూర్య, అనిల్, గౌరీ, హరి, భాస్కర్, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన పింఛన్లు పంపిణీ చేసిన సూపర్ సర్పంచ్.

**అరకులోయ పెన్ పవర్ 2** :కొత్తగా మంజూరైన నాలుగు పింఛన్లను లోతేరు గ్రామపంచాయతీ సూపర్ సర్పంచ్ శ్రీరాములు
సచివాలయ సిబ్బంది వార్డు సభ్యులతో కలిసి శనివారం పంచాయతీ సచివాలయంలో పింఛన్లు పంపిణీ చేశారు.వివరాలు ఇలా ఉన్నాయి. కొత్త విడో పింఛన్లు నూతనంగా మంజూరైన నాలుగు పెన్షన్లను సూపర్ సర్పంచ్ శ్రీరాములు ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశామని సచివాలయం సిబ్బంది ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.. ఈ కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది వార్డ్ నెంబర్లు,నాగేష ,అప్పలరాజు,గ్రామ పెద్దలు గుబాయ్ వెంకట్రావ్,పాంగి ఆనందరావు,స్వాభి మంగళయ్య ,పాంగి కోగేశ్వరరావు,జనం గోపాల్ దితరులు పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ పథకం రైతులకు ప్రయోజనం చేకూరుస్తుంది





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో శనివారం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల ఇన్చార్జి వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొర్ర బలరాం పాల్గొని రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల విశేషాలు, ప్రయోజనాలను సవివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జీకే వీధి సర్పంచ్ సుభద్ర, ఎంపీటీసీ రిమెల రాజేశ్వరి, జీకే వీధి పంచాయతీ అధ్యక్షుడు కాకురి వెంకటరమణ, భూత్ ఇన్చార్జి మటం రాజబాబు, భూత్ కన్వీనర్ కోర్ర రాంబాబు, టీడీపీ మాజీ మండల అధ్యక్షులు ముక్కల మహేష్, జనసేన పార్టీ ముఖ్య నాయకులు బత్తుల సిద్ధార్థ్, మార్కు గడుతూరి పరమేశు, జీకే వీధి మండల పిసా కోశాధికారి లకే రామచంద్రుడు పాల్గొన్నారు.అలాగే వ్యవసాయ అసిస్టెంట్ సాగిన కృష్ణపడాలు, జీకే వీధి వన్ వన్ అగ్రికల్చర్ అసిస్టెంట్ గుండ్ల మేఘమాల, పలువురు రైతులు, గ్రామస్థులు పాల్గొని ఈ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పంచకర్ల సందీప్ ను అభినందించిన మంత్రి డోలా, ఎమ్మెల్యే గంటా



**భిమిలి, పెన్ పవర్ ఆగస్టు 2** : పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యునిగా నియమి తులైన జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల నాగ సందీప్ ను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందించారు. ఎం.వి. పి. కాలనీలోని గంటా శ్రీనివాసరావు నివాసంలో శనివారం సందీప్ వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సందీప్ కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ హయంలో ప్రజల పక్షాన నిలబడి సందీప్ అనేక పోరాటాలు చేశారని గంటా గుర్తు చేశారు. సందీ ప్ కు పదవి ఇవ్వడం ద్వారా కష్టపడి పనిచేసే నాయకులకు తగిన గుర్తింపు ఇచ్చినట్టయ్యిం దని పేర్కొన్నారు. భీమిలి మార్కెటింగ్ కమిటీ అధ్యక్షుడు కురుమిన రామస్వామి నాయుడు, 8 వ వార్డు జనసేన అధ్యక్షుడు శాఖరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎలా కాపాడాలి

- మానసిక మరియు విద్యా అభివృద్ధికి ఎలా దోహదపడాలి
- కొటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సెల్ఫ్ లీడర్షిప్ వర్క్షాప్,
- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల
- వీరాంజనేయ స్వామి



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, ఆగస్టు 2.** :జోన్-1లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకు లాల 33 మంది ప్రిన్సిపాళ్లు మరియు ముగ్గురు డిసిఒల కోసం కొటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెల్ఫ్ లీడర్షిప్ వర్క్షాప్ నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. మంత్రి , ప్రిన్సిపా ళ్లు తమ నాయకత్వ నైపుణ్యాలను ఎలా అభివృద్ధి చేసుకోవాలి, విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎలా కాపాడాలి, వారి మానసిక మరియు విద్యా అభివృద్ధికి ఎలా దోహదపడాలి అనే విషయాలను వివరంగా తెలియజేశారు. విద్యా సంస్థల్లో సానుకూలమైన మార్పులు తీసుకురా వడానికి ప్రిన్సిపాళ్లు దార్శనికతతో మరియు బాధ్యతతో ముందుండాలని ఆయన సూచిం చారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడి యట్ రెండవ సంవత్సరం విద్యార్థులతో పాటు 80 మందికి లాంగ్ టర్మ్ నీట్ కోచింగ్ అందజేసి వారిని డాక్టర్లు చేసే దిశగా ప్రోత్సహిస్తామని మంత్రి గారు ప్రకటించారు. విద్యార్థులకు అన్ని విధాలుగా విద్యా మరియు భావోద్వేగ మద్దతు ఇవ్వాలన్నది ఆయన ప్రధాన సందేశం.ఈ వర్క్షాప్లో ప్రిన్సిపాల్స్ యొక్క"స్వీయ నాయ కత్వాన్ని అభివృద్ధి చేసుకోవడం ద్వారా సంస్థ లో ఇతరుల నాయకత్వాన్ని ఎలా పెంపొందిం చవచ్చు" అన్న అంశంపై శిక్షణను అందించిన కొటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సభ్యులు మిస్టర్ థామస్ మరియు మిస్టర్ ఫరీజ్ ను మంత్రి గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వర్క్షాప్ ప్రిన్సిపాళ్లలో స్వీయ నాయకత్వం అభివృద్ధికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని మంత్రి గారు పేర్కొన్నారు.ఈ శిక్షణలో పాల్గొన్న ప్రిన్సిపాళ్లు కు, ఇది వ్యక్తిగతంగా మరియు సంస్థ పరంగా అభివృద్ధి కి దోహదం చేస్తుందంటూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు,
ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖపట్నం డిసిఓ ఎన్ రామకృష్ణ, విజయనగరం డి సి ఓలి ఎస్ రూపవతి మరియు శ్రీకాకుళం డి సి ఓ జి గ్రేస్ లు పాల్గొన్నారు

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన సభ్యత్వ నమోదు





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఆగస్టు 2 :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్ పై అవగాహన సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం హుకుంపేట మండలంలో బాలుర ఆశ్రమ పాఠశాల-2 ఇంగ్లీష్ మీడియం ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యవంతమైన సమాజం బాల్యవివాహాలు నివారణ పలు అంశాలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు వారి భవిష్యత్తులో మంచి ప్రయోజకులు కావాలని సామాజిక స్పృహ కలిగి ఉండాలని అన్నారు. బాల్యవివాహాలు జోలికి పోవద్దని గంజాయి తదితర మత్తుపదార్థాల జోలికి పోరాదని హెచ్చరించారు. ప్రభుత్వాలు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్ కలలను నెరవేర్చుకోవాలని కోరారు. ఆరోగ్యవంతమైన సమాజం కొరకు తామంతా కృషి చేయాలని అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న సేవలను వివరించారు. అనంతరం ఉపాధ్యాయులు రెడ్ క్రాస్ సొసైటీ కి తోడ్పాటు అందించేందుకు సభ్యత్వ నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయులకు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు కార్యదర్శి జి గౌరీ శంకర్రావు కోశాధికారి పి సూర్యారావు కార్యవర్గ సభ్యులు టి ప్రసాద్ నాయుడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే అప్పలకొండ, మీనా కుమారి పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి,ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నా కూటమి ప్రభుత్వం

- హర్షం వ్యక్తం చేస్తున్నా రైతులు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 2:** రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం అందించే పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభ లైవ్ కార్యక్రమంను రైతులు తిలకించేలా రింతాడ రైతు సేవ కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ సౌందర్య ఏర్పాటు చేశారు. ఈ లైవ్ కార్యక్రమంను రింతాడ రైతు సేవ కేంద్రంలో శనివారం రైతులతో కలిసి ప్రజా ప్రతినిధులు,నాయకులు వీక్షించారు.రైతులకు కేంద్రం ఏటా ఇచ్చే పీఎం కిసాన్ సమ్మాన్ నిధుల్ని ఇవాళ వారణాసిలో ప్రధాని మోడీ విడుదల చేసిన తర్వాత వారణాసిలో ప్రధాని మోడీ ప్రసంగం ముగిశాక సీఎం చంద్రబాబు అన్నదాత సుఖీభవ పథకాన్ని దర్శిలో ప్రారంచారు.అనంతరం అన్నదాత సుఖీభవ పథకం లబ్దిదారులకు కేంద్రం ఇచ్చే రెండు వేలకు తోడు, రాష్ట్రం తరపున మరో ఐదు వేలు కలిపి మొత్తం 7 వేలు జమ చేయనున్నారు. ఇప్పటికే ఈ పథకం లబ్దిదారుల్ని గుర్తించడంతో పాటు అర్హులెవరూ నష్టపోకుండా ప్రభుత్వం పలు జాగ్రత్తలు తీసుకుంది. అర్హులు అయ్యుండి డబ్బులు పడకపోతే అగ్రికల్చరల్ అసిస్టెంట్ ని సంప్రదించాలని పలువురు నాయకులు ప్రశంసిస్తూ రైతులకు సూచించారు.మొత్తం మీద నేడు ఆంధ్రప్రదేశ్ లో అన్నదాతలకు ఆసరాగా నిలిచే ఈ పథకం ప్రారంభం కానుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్,వార్డు సభ్యులు గెమ్మెల పాల్సు,పాంగి లక్ష్మి , పెసా గ్రామ కమిటీ కార్యదర్శులు తగ్గి సోమరాజు,పాంగి కృష్ణ మరియు కూటమి నాయకులు సాగిన రంగారావు,తగ్గి శ్రీరాములు, చిన్నయ్యపడాల్,వైసిపి నేతలు బొబ్బిలి వెంకట్రావు, కంకిపాటి నారాయణరావు,సూరిబాబు, మరియు మహిళలు వివిధ గ్రామాల నుంచి హాజరైన రైతులు పాల్గొన్నారు.

# ఒడ్డుదాటే వరకు ఓడ మల్లన్న ఒడ్డు దాటేక బోడి మల్లయ్య




- అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లు మీ ఇంటికి పెట్టనివ్వకండి
- స్మార్ట్ మీటర్లు ట్రూ అప్, అదనపు ఛార్జీలు రద్దు చెయ్యాలి
- వామపక్ష ప్రజా సంఘాలు డిమాండ్

**బిమిలి, పెన్ పవర్, ఆగస్టు 2 :**మధురవాడ నగరంపాలెం రోడ్డు నుండి విద్యుత్ ఇ ఇ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన అనంతరం ధర్నా "ఒడ్డుదాటే వరకు ఓడ మల్ల న్న ఒడ్డు దాటేక బోడి మల్లయ్య" సామెత చందంగా ఉందని రాష్ట్రంలోని టిడిపి, జనసేన బిజెపి కూటమి పాలన అని ఏఐటీయూసీ, సీఐటీయూ,ఎపిఎఫ్టియు జిల్లా నాయకులు ఎం పైడిరాజు డి అప్పలరాజు కె దేవా తదితరులు ఏద్దేవా చేశారు గృహాలకువిద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించే ప్రతిపధాన విరమించాలని డిమాండ్ చేస్తూ మధురవాడ జంక్షన్ నుండి విద్యుత్ ఇ ఇ కార్యాలయం వరకు వామ పక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యం లో నిరసన ప్రదర్శన నిర్వ హించిన అనంతరం ధర్నా నిర్వహించారు ధర్నా నిద్దేశించి నాయకులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్లు పెడితే పగల గొట్టండని ప్రతిపక్షంలో ఉండగా నేటి మంత్రి నారా లోకేష్ ప్రజలకు పిలుపు నిచ్చారని వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పెట్టి,ట్రూఅప్, అదనపు ఛార్జీల పేరుతో ప్రజలపై విపరీతమైన భారాలు వేస్తున్నది మాకు అధికారమివ్వండి మేము వీటిని రద్దు చేస్తామని నాడు టిడిపి, జనసేన,బిజెపి కూటమి నేతలు ప్రజలకు హామీ నిచ్చారని అధికారం చేపట్టాక అవే స్మార్టోమీట ర్లు బిగిస్తున్నారన్నారు ట్రఅప్ అదనపు కరెంటు ఛార్జీలు పెంచారని ప్రభుత్వం మారినా ప్రజలపై భారాలు ఆగలే దన్నారు పైగా ఈ స్మార్ట్ మీటర్లు వలన ప్రజలకు ఎటువంటి నష్టంలేదని భారాలు పడవని ఎపిఇపిడిసిఎల్ సిఎండి ద్వారా ప్రకట న చేయిం స్తున్నారని వీటివలన ప్రజలకు నష్టం లేకపోతే ప్రతిపక్షంలో ఉండగా ఎందుకు వ్యతిరే కించారని ప్రశ్నించ్చారు ముఖ్యమంత్రి చంద్రబా బు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్రమంత్రి నారా లోకేష్లకు ఏమాత్రం చిత్తశు ద్ధి ఉన్నా స్మార్ట్ మీటర్లు పెంచిన కరెంటు ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు స్మార్ట్ మీటర్ మీ ఇంటికి పెట్టడానికి మీరు అంగీకరిస్తే "పులి బోనులో మీరు తలపెట్టినట్లే" నని.స్మార్ట్ మీటర్ మీఇంటికి పెట్టనివ్వకండని వీటి రద్దుకు జరుగుతున్న ఆందోళనలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేసారు.స్మార్ట్ మీటరు వలన అనర్థాలు, భారా లు సింగల్ ఫేజ్ మీటరుకి రూ.8927లు త్రీఫేజ్ మీటరుకు రూ.17,286లు 93 వాయిదాల్లో ప్రతినెల డబ్బులు కట్టాలనన్నారు.ప్రజలపై 25వేల కోట్ల రూపాయిల అదనపు భారం పడు తుంది. అదానీకి లాభాలు,ప్రజలకు భారాలు పెరుగుతాయి.ఇంత వరకు కరెంటు వాడిన తరువాత 15 రోజుల్లో బిల్లు చెల్లించేవారం. ఇప్పుడు ముందుగానే డబ్బులు కట్టి రీఛార్జ చేయాలి.రీఛార్జ్ సకాలంలో చేసుకోలేకపోతే చీకట్లో గడపాల్సిందే. మీటరు పాడైతే మళ్ళీ మనం డబ్బులు కట్టాలి.పీక్ టైమ్ పేరుతో రాత్రులు, సెలవు దినాలు, వేసవికాలంలో వాడే కరెంటుకు అదనపు ఛార్జీలు కట్టాలి. విద్యుత్ ప్రభుత్వం చేతిలో ఉంటే ప్రశ్నించగలం. అదానీ పరమైతే ఎక్కడ ప్రశ్నించగలం. జవాబుదారీ ఉండదు.అదానీ లాభాల కోసం ప్రజలెందుకు బలికావాలి". స్మార్ట్ మీటర్లు, అదనపు ఛార్జీలు వేయడంలో వైసిపి, టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు ఒకటేనని తెలిపోయింది. అందుకే స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్, అదనపు ఛార్జీల రద్దుకై. వామపక్ష కార్మిక, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ధర్నా అనంతరం విద్యుత్ ఇ ఇ బి సింహాచలం నాయుడుకి వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఏఐటీయూసీ, ఐద్వా, ఎపి మహిళా సమాఖ్య, ఎఐవైఎఫ్, డివైఎఫ్ఐ, వార్వ, నివాస్ తదితర ప్రజాసం ఘాల నాయకులు జె డి నాయుడు, రాజకు మార్, వి సత్యనారాయణ, ఆర్ బాబురావు, బి ఎన్ మూర్తి, శేఖగిరిరావు, ఎం డి బేగం, బి కొండమ్మ కె బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు నాటక రంగానికి అమూల్య సేవలందించిన బళ్లారి రాఘవ

- అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా 145వ జయంతి వేడుకలు
- నివాళులర్పించిన పలువురు పోలీసులు



**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 2 :** తెలుగు నాటక రంగంలో చిరస్థాయిగా నిలిచిన ప్రముఖ నాటక రచయిత, నటుడు, సంఘసేవకుడు బళ్లారి రాఘవ 145వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు బళ్లారి రాఘవ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీలు మాట్లాడుతూ"బళ్లారి రాఘవ తెలుగు నాటకరంగానికి మాత్రమే కాకుండా సమాజం మార్పు వైపు దారితీసే శక్తిగా కళను ఉపయోగించిన మహానుభావులు. ఆయన రచనలు నేటికీ ప్రజల్లో చైతన్యం నింపుతున్నాయి. నాటకాల రూపంలో సామాజిక సమస్యలను సమర్థంగా ప్రదర్శించి స్పష్టమైన సందేశాలను ఇచ్చారు. బళ్లారి రాఘవ సహజ నటన, రచనలలోని సంస్కార బోధనలు, సామాజిక బాధ్యతకు ఆయన చూపిన నిబద్ధత యువతకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నేటి సమాజ నిర్మాణంలో కళలకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించి, విలువలతో కూడిన కళా అభిరుచి యువతలో పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటిసీ డిఎస్పీ బి.మోహనరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బెండి వెంకటరావు, బాల సూర్యారావు, లక్ష్మి, గఫూర్, ఎస్సైలు ప్రసాద్, సురేష్ బాబు, గిరి, పోలీస్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## యువత ను గంజాయికి, మత్తుపదార్ధాలు కు బానిసలను చేశారు

**దుకాణానికి పరిశ్రమ కి తేడా తెలియని వ్యక్తి అమర్నాథ్ టీడీపీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి**



**విస్కీ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 2 :**వైసీపీ నేత అమర్నాథ్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు అని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. అమర్నాథ్ సర్పంచ్ కి తక్కువ ,వార్డ్ మెంబర్ కి ఎక్కువ అని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో విశాఖ లో ఒక్క ఐటీ కంపనీ అయిన పెట్టారా అని ప్రశ్నించారు.

రాజధాని పేరుతో విశాఖ లో ఐటీ పరిశ్రమలను ఖాళీ చేయించారు.వైసీపీ అరచకాలను గ్రహించి 11 సీట్లుకె రాష్ట్ర ప్రజలు పరిమితం చేశారు అని అన్నారు. అమర్నాథ్ కు రాజకీయ భిక్ష పెట్టింది టీడీపీ.చిన్న వయస్సు లో అమర్నాథ్ కు చంద్ర బాబు కార్పొరేటర్ సిటు ఇచ్చారని మర్చిపోయి ఈరోజు చంద్రబాబును విమర్శిస్తున్నారు

షాప్ కు పరిశ్రమ కు తేడా తెలియని వ్యక్తి అమర్నాథ్.అమర్నాథ్ కోడిగుడ్డు మంత్రిగా రాష్ట్రానికి సుపరిచితం అని వ్యంగ్యంగా అన్నారు.గతం లో విదేశీ పర్యటన కు వెళ్లిన జగన్ ఎన్ని పరిశ్రమలు తెచ్చారో అమర్నాథ్ చెప్పాలని డిమాండ్ చేశారు.వైసీపీ నాయకులు వ్యవహారశైలి మార్చుకోకపోతే కేవలం ఒక్క సిటు కె పరిమితం అవుతారు.కూటమి ప్రభు త్వం ఏర్పాటైన సంవత్సర కాలంలోనే సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి చేస్తుంది.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అవినీతి ఒక్కొక్క టిగా బయటపడుతుంది.సీఎం చంద్రబాబు రాయలసీమను రతనాల సీమాగా మారుస్తు న్నారని అన్నారు.అమర్నాథ్ అన్ని తెలుసుకొని మాట్లాడాలి లేకపోతే ప్రజలే మరింత బుద్ధి చెబుతారని అన్నారు,సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లను విమర్శించే స్థాయి అమర్నాథ్ కు లేదు.దమ్ముంటే అమర్నాథ్ చర్చకు రావాలి కూటమి ఏమి చేసిందో చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము. నువ్వు చర్చకు రాకపోతే కాగితం పులిలా మిగిలిపోతావని అన్నారు

కూటమి ప్రభుత్వంలో కక్ష సాధింపులు లేవు. తప్పు చేసినవారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి.జాబ్ కెలాండర్ పేరుతో యువతను మోసం చేశారు.యువత ను గంజాయికి, మత్తుపదార్ధాలు కు బానిసలను చేశారు అని ఆరోపించారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది.వైసీపీ నాయకులు ఎప్పుడు వచ్చిన చర్చకు మేము సిద్దంగా ఉన్నాము అని సవాల్ విసిరారు.

## మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు






**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్ట్ 2 :** చోడవరం పోలీస్ శాఖ మరియు వన్ స్టాప్ సెంటర్ - మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. అనకాపల్లి, చోడవరం, గోవాడ గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్లో డిస్ట్రిక్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అండ్ ఎంపవర్మెంట్ ఆఫీస్, ఎన్ సూర్యలక్ష్మి మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.అప్పలరాజు ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటుచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ మరియు మహిళా శిశు సంక్షేమశాఖ ద్వారా అందించే సేవలు గురించి, భేటీ బచావో భేటీ పడవో ప్రాముఖ్యత గురించి, సఖి వన్ స్టాప్ సెంటరు ద్వారా కలిపించే సహాయ సహకారాలు గురించి, జిల్లా బాలల సంరక్షణ యూనిట్ అందించే సేవలు గురించి మరియు స్పెషల్ ఐస్ అడాప్షన్ ఏజెన్సీ (శిశు గృహ) ద్వారా అందించే సేవలు గురించి, అన్ వాంటెడ్ చైల్డ్ గురించి టీనేజ్ ప్రెగ్నెన్సీ ల గురించి అవగాహన కల్పించారు. మరియు బాల్య వివాహాల నిర్మూలన, మరియు పోక్సో చట్టం గురించి, పోస్ట్ చట్టం గురించి ఆడపిల్లల రక్షణ సంరక్షణ గురించి, మరియు సైబర్ సెక్యూరిటీ గురించి, హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి ఆవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మేరీ సువార్త డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్, ఎస్సై చోడవరం

కె.యం.వి. మంజుల వాణి, సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్, వన్ స్టాప్ సెంటరు రమేష్, డిసిపిఓ, సునీత రాణి, పారా లీగల్, సరస్వతి (కేసు వర్కరు), మరియు గ్రామ పెద్దలు మరియు స్కూల్ కమిటీ చైర్మన్ మరియు ఇంచార్జ్ హెచ్ఎం, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో ఏపిఐఐసికి భూమి పత్రాలు అందజేత

**ఫ్యాక్టరీ నిర్మాణానికి ఎకరా 45 సెంట్లు ప్రభుత్వ భూమిని కేటాయింపు**



**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 2 :** జీవీఎంసీ 92వ వార్డ్, వెంకటపురం, పద్మనాభనగర్ నందు ఎమ్మెస్ఎంఏ ఫ్లాట్ టెడ్ ఫ్యాక్టరీ కొరకు ప్రభుత్వ భూమిని ఎకరా 45 సెంట్లు ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు ఏపిఐఐసి ప్రభుత్వరంగా సంస్థకు అప్పగించి, స్థల సేకరణ ప్రాంతాన్ని ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం గణబాబు పరిశీలించారు. అనంతరం స్థల పత్రాన్ని ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు ఏపిఐఐసి అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ ఎమ్మెస్ఎంఏ

ఫ్లాట్ టెడ్ ఫ్యాక్టరీ ద్వారా కూటమి ప్రభుత్వంలో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుచేసి, మధ్యతరగతి వారిని వ్యాపారస్తులగా చేసి, ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ పరిశ్రమలు ఉపయోగకరంగా వుంటాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో గోపాలపట్నం మండల తహసీల్దార్ రమేష్, 90 వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడీ రమణ, ఏపిఐఐసి జోనర్ మేనేజర్ ఏ.సింహాచలం, కూటమి నేతలు దాడి రమేష్ నాయుడు, నారిపిన్ని సత్తిరాజు, నందవరపు సోములు, కంపర ఆనంద్, బొడ్డేటి విజయ్, శరగడం అరుణ్ కుమార్, నరవ అనూష, పట్నాల అరుణ్, నగపల్లి లత, దాడి సురేష్, గవ్వ భాస్కర్, గొంతున శ్రీను, గొంతున బాబు, దివాకర్, జి.రాజు, డిజెడ్ఎం ఏ.కిషోర్, మేనేజర్స్ లోహికుమార్, పవన్ కుమార్ తదితరులు పాల్గున్నారు.ద

## కానిస్టేబుల్ ఫలితాల్లో సత్తా చాటిన నడుమూరు యువత

- సిరగం మీనాక్షి, సిరగం లక్ష్మణ్ లకు అభినందనలు వెలువ.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 02.**మండలంలో గల ఏనుగురాయి పంచాయతీ నడుమూరు గ్రామానికి చెందిన ఇద్దరు ఏపీ పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో సత్తా చాటారు. నడుమూరు గ్రామానికి చెందిన సిరగం మీనాక్షీ సివిల్ కానిస్టేబుల్ గాను, సిరగం లక్ష్మణ్ ఏపీఎస్పీ కానిస్టేబుల్ గా ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. నడుమూరు గ్రామానికి చెందిన ఇద్దరు ఏపీఎస్పీ కానిస్టేబుల్స్ ఉద్యోగాలు దక్కించుకోవటం గర్వించదగ్గ విషయమని అన్నారు. గ్రామం నుండి ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ ఉద్యోగంలో ఎంపికైన లక్ష్మణ్, మీనాక్షిలకు మండల వాసుల నుండి అభినందనలు వెలువెత్తుతున్నాయి.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాలు జయప్రదం చేదాం..!

- ప్రపంచ ఆదివాసి దినోత్సవం ప్రతి గిరిజన గ్రామంలో జరగాలి.
- ఆగస్టు 1 నుండి 9 వరకు జరిగే వారోత్సవాలను విజయవంతం చేయాలి!.
- సంఘు రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర పిలుపు



**పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు 2.** ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్ట్9 పురస్కరించుకొని ఆదివాసి గిరిజన సంఘం పిలుపు మేరకు ఆగస్ట్ ఒకటి నుండి 9 వరకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. అని ఈ వారోత్సవాల్లో బాగంగా మండలకేంద్రంలోని గిరిజన సంఘం సంఘ కార్యాలయం లో రెండవ రోజు కార్యక్రమం మండల కార్యదర్శి టి క్రిష్ణరావు అధ్యక్షతన జెండావిస్కరన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ,ఈ ఆగస్ట్ 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం, ఆదివాసీ హక్కులు చట్టాలు రక్షణదినం కావాలని ఆయన అన్నారు అలాగే. 1/70 భూబదలాయింపు నిషేధ చట్టం, పిసా చట్టాలను పటిష్టంగా అమలుకు ఆదివాసులు ఉద్యమాలకు కలసి రావాలని పిలుపునిచ్చారు.

జివో నంబర్ 3 స్థానంలో ఏజెన్సీలో వందశాతం ఉద్యోగ ఉపాద్యాయ నియామక చట్టం చెయ్యాలని,ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చెయ్యాలనీ వారు డిమాండ్ చేశారు

మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ పోస్టులు మినహాయింపు చెయ్యాలని అన్నారు వారం రోజుల పాటు గ్రామ గ్రామాన జరిగే వారోత్సవాలు. విజయవంతం చెయ్యాలని వారు పిలుపునిచారు

ఆగస్టు 9 తేదీన ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఏజెన్సీ ప్రాంతాల్లో వంద శాతం ఉద్యోగ ఉపాద్యాయ నియామక చట్టం చెయ్యాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టీ. కృష్ణారావు,జిల్లా మహిళా సంఘం కార్యదర్శి ఎస్, హైమావతి, సీఐటీయూ మండల కన్వీనర్ ఎస్,కొండలరావు , సంఘ నాయకులు కె ఆనందకుమార్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## 1.18 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు






**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, ఆగస్టు 02.** :జీవీఎంసీ 50వ వార్డు పరిధిలో 1.18 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో నార్త్ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు,జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము,బీజేపీ నాయకులు శ్యామల దీపిక,సునీల్ అగర్వాల్ పాల్గొన్నారు.వారికీ 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, వార్డు టీడీపీ అధ్యక్షులు సనపల వరప్రసాద్, మార్కెటింగ్ డైరెక్టర్ తమ్మినేని పద్మజ స్వాగతం పలికారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే చేతులు మీదుగా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.50వ వార్డులో రానున్న రోజులలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.వార్డులో పార్క్ లు,కొండ ప్రాంతంలో సమస్యలను తన ద్రుష్టికి తీసుకువచ్చారని త్వరలో అన్ని సమస్యలు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.ఈ సందర్బంగా వరప్రసాద్ ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లి వాటిని పరిష్కారం చూపాలని,వార్డులో రైతు బజార్ ఏర్పాటు చేయాలనీ కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షులు వెంకట్రావు, బీజేపీ నాయకులు కె వి రమణ,నంబాళ్ల ఈశ్వరరావు, సనపల నరసింహ స్వామి, సనపల రామకృష్ణ కూటమి నాయకులు ఉన్నారు.

## నూతన వృద్ధాప్య మరియు వితంతు పెన్షన్లు పంపిణీ.



**పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు 2** హుకుంపేట పంచాయతీ హుకుంపేట గ్రామం లో నూతన వితంతు పెన్షన్ లు ను సర్పంచ్ సమిడ. వెంకట పూర్ణిమ చేతులు మీదుగా పంపిణి చేసారు ఈ కార్యక్రమం లో హుకుంపేట మండల్ అధ్యక్షులు అనిల్, వార్డ్ మెంబెర్ నూకరాజు, వెల్ఫేర్ అసిస్టెంట్ భారతి, నాయకులు జగదీష్ పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు..

# అన్నదాత" సుఖీభవ - పీఎం కిసాన్" పథకానికి నేడు శ్రీకారం





### స్వర్ణాంధ్ర సాధన దిశగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి

**భీమిలి,పెన్ పవర్.ఆగస్టు 02 :** స్వర్ణాంధ్ర సాధన దిశగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలవు తున్నాయని, అందులో భాగంగా "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" పథకానికి నేడు శ్రీకారం చుట్టడం జరిగిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. భీమిలి నియోజకవర్గం పద్మనాభ మండలం, పాండ్రంగి గ్రామంలో "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమాన్ని, అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. అన్నదాత సుఖీభవ బి పీఎం కిసాన్ పథకంలో రైతులకు సంవత్సరానికి 20 వేల చొప్పున రాబోయే 5 సంవత్సరాల లో లక్ష రూపాయలు అందజేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రైతు లేకపోతే తిండి లేదు, రైతు దేశానికి వెన్నెముక అన్నారు. దేశంలో రైతులకు, పెన్షనర్లకు ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందించేది ఆంధ్ర ప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం మాత్రమేనని తెలిపారు. రైతులను ఆదుకోవడానికి మంత్రులతో ధరల స్థిరీకరణ కమిటీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. జిల్లాలో 18,500 పట్టాదారు పాస్ పుస్తకాలను ఆగస్టు 15 నాటికి పంపిణీకి చర్యలు తీసుకుం టామని చెప్పారు. ఆగస్టు 15 నుండి మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం కల్పి స్తుందని, విశాఖలో పరిశ్రమల ద్వారా 8.50 లక్షల ఉద్యోగాల కల్పన కు పరిశ్రమల ఏర్పా టుకు ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగినట్లు మంత్రి ప్రకటించారు.ఈ సందర్భంగా ఒక కోటి 10 లక్షల వ్యయంతో పాండ్రంగి నుండి ఎన్ హెచ్ 5 వరకు బి.టి రోడ్ పునర్నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేసారు. అదేవిధంగా రూ.10 లక్షల వ్యయంతో గ్రామంలో నిర్మిం చనున్న డ్రైనేజ్ పనులకు శంకు స్థాపన చేసారు.భీమిలి నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకంలో 10 కోట్ల,28 లక్షల 49 వేలు మెగా చెక్కును ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి రైతులకు మంత్రి అందజేశారు. రూ.10 లక్షల విలువ చేసే డ్రోన్లను 80 శాతం సబ్సిడీతో రెడ్డిపల్లి గ్రామానికి చెందిన 5 గురు రైతులకు మంత్రి పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా ధాన్యంతో ముఖ్యమంత్రి చిత్రపటానికి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, ఎం.ఎల్. సి వేపాడ చిరంజీవి రావు లతో కలసి మంత్రి అభిషేకం చేశారు.భీమిలి శాసనసభ్యుల గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, భీమిలి నియోజక వర్గం లో 7 గ్రామాలలో సర్వే జరగలేదని అందువల్ల ఆ గ్రామాలలో నివసించే రైతులకు రైతు భరోసా సమస్యలు ఏర్పడ్డాయని వాటికి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని మంత్రిని కోరారు,జిల్లా జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్టవ్యాప్తంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునా యుడు ప్రకాశం జిల్లా నుండి "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి రైతు కుటుంబానికి మూడు విడతలలో రూ. 20,000/- నేరుగా వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతగా 7వేల రూపా యలు, రెండవ విడతగా 7వేల రూపాయలు, మూడవ విడతగా 6 వేల రూపాయలను రైతులకు అకౌంట్లో జమ చేయడం జరుగుతుంద న్నారు. గ్రామాలలో గ్రామసభలను నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు మరియు గైడెన్స్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో భీమిలి ఆర్డిఓ సంగీత్ మహ దుర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అప్పల స్వామి, మండల వ్యవసాయ అధికారులు, స్థానిక తహశీల్దార్, ప్రజా ప్రతినిధులు, అధికారు లు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి నిత్య అన్నదానానికి విరాళమిచ్చిన కావూరి నితీష్ చంద్ర

**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 2 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలోశ్రీ స్వామివారి నిత్య అన్నప్రసాద సేవలో భాగంగా, విశాఖపట్నం పాండురంగాపురం నివాసితులు కావూరి నితీష్ చంద్ర రూ.లక్ష 116 విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని దేవస్థానం ప్రోటోకాల్ కార్యాలయంలో పర్యవేక్షణ అధికారి కె. వెంకటేశ్వరరావుకు చెక్కు అందజేశారు.

తదనంతరం, కావూరి నితీష్ చంద్రకి స్వామివారి దర్శనానంతరం, స్వామివారి శేషవస్త్రములతో సత్కరించబడి, స్వామివారి ప్రసాదాలను అందుకున్నారు. ఈ ఉదార సేవకు దేవస్థాన అధికారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, శ్రీ స్వామివారి కృప వారి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని




కోరుకుంటున్నారని తెలియజేశారు.

## టీవీ ముక్తా భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమం .






**పెన్ పవర్ ఆగస్టు 2**

హుకుంపేట ఆరోగ్య కేంద్రం లోగల హుకుంపేట సంతలో టీవీ ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సౌజన్య డాక్టర్ లక్ష్మి చిట్టపులి మాట్లాడుతూ సంతలో వచ్చిన ప్రజలకు క్షయ వ్యాధి గురించి అవగాహన కార్యక్రమము నిర్వహిస్తూ సంత మెయిన్ రోడ్డు కూడలి నుండి హుకుంపేట బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించారు. అలాగే మానవహారం నిర్వహించి 60 సంవత్సరాల పైబడిన వారు షుగర్, వ్యాధిగ్రస్తులు , ధూమపానం మరియు మద్యపానం, సేవించేవారు మరియు గత ఐదు సంవత్సరాలు క్షయ వ్యాధిగ్రస్తులు, మరియు రెండు వారాలకు. మించిన దగ్గు ఉన్నవారు శరీర బరువు తగ్గినవారు కపం పరీక్షలు చేయించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు క్షయ వ్యాధిగ్రస్తులు మందుల వాడిన కుటుంబ సభ్యులు కూడా లక్షణాలు లేకపోయినా ఎక్స్ పరీక్ష ద్వారా టీవీ నిద్దరించవచ్చు అని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గండేరు సత్యం , టీబి సూపర్వైజర్స్ సదానందం, నగేష్ దొర డి పి సి రామరాజు ధనరాజ్ పీహెచ్ఎన్ జానకమ్మ, హెచ్ వి పద్మజ సదానందం, రామరాజు, ఎం ఎల్ హెచ్ పి స్వప్న, శైలజ, రమ్య అలాగే ఆశ కార్యకర్తలు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం



- వైసిపి పంచాయితీ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం.
- వైసీపీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 02.** మండలంలో గల వనభసింగి, పెదగూడ, కిలగడ, కించాయిపుట్టు పంచాయితీల పరిధిలో పలు గ్రామాలలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం తో పాటు వైసిపి పంచాయితీ కమిటీ ఎన్నికలు నిర్వహించామని వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు అరుకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం ఆదేశాలతో బాబు ష్యూరిటి మోసం గ్యారెంటీ కార్యక్రమం తో పాటు వైఎస్ఆర్సిపి పంచాయతీ కమిటీ ఎన్నికలు నిర్వహించామని తెలిపారు. ఆయా పంచాయితీలలో పంచాయితీ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా కమిటీ సభ్యులను ఎన్నుకున్నమని, అలాగే గడప గడప కు వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరించామన్నారు. ఎటువంటి గొడవలకు తావు లేకుండా సమన్వయం చేసుకుంటూ పంచాయతీ కమిటీ ఏర్పాటు చేశామని, పార్టీ బలోపేతానికి పంచాయతీ కమిటీ పనిచేయాలని కమిటీ సభ్యులకు పలు సూచనలు సలహాలు అందించామన్నారు. కూటమి ప్రభుత్వం బూటకపు హామీలు ఇచ్చి ఈరోజు వరకు హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తుండడం సిగ్గుచేటు అని, సుపరిపాలన బంగారు భవిష్యత్తు అంటూ ప్రజలకు చంద్రబాబు నాయుడు మోసం చేస్తున్నారని, అవన్నీ నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని ప్రభుత్వం తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా జెసిఎస్ ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, జోలపుట్ సర్పంచ్ దొర నీలకంఠం ఎంపిటిసి కె నబ్బో, వైసిపి సీనియర్ నేతలు జె వి వి ఎన్ మూర్తి, జయదేవ్, సన్యాసిరావు, తిరుపతి రావు, జి అర్జున్, తిరుపతి, సాధురామ్, రాంప్రసాద్,

రమేష్, పులిరాజు, గంగరాజు, రామరాజు , వార్డు సభ్యులు, ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన పంచాయితీ కమిటీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం

**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు :** ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా



జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను



అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# పేద మహిళ వైద్యానికి వాసుపల్లి రూ.5000 సాయం



కళింగ కోమటి కి చెందిన నారాయణమ్మను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**విశాఖ దక్షిణం పెన్ పవర్ ఆగస్టు 2 :**దక్షిణ నియోజకవర్గ ఆపద్బాంధవుడు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పేద మహిళ వైద్యానికి రూ. 5000 ఆర్థిక సాయం చేశారు. 33 వ వార్డులో కలింగ కోమటి కులానికి చెందిన నారాయణమ్మ గుండె, దీర్ఘకాలిక వ్యాధులతో గత కొన్నేళ్లుగా మంచాన పడ్డారు. వార్డు అధ్యక్షుడు ముత్తాబత్తుల రమేష్ ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి ఇంటికి వెళ్లి పరామర్శించి సొంత నిధులతో 5000 నగదు ను అందజేశారు. మెడికల్ పరంగా ఎటువంటి సహాయం కావాలన్నా తనని సంప్రదించవచ్చునని ఆమెకు భరోసా కల్పించారు. గెలిచినా ఓడిన దక్షిణ నియోజకవర్గ పేద ప్రజలకు తాను ఎప్పుడూ అండగా ఉంటాననీ అన్నారు. బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలు, క్రైస్తవ సోదరులు అన్ని మతాలు కలిగిన తమ నియోజకవర్గ ప్రజలతో తనకి విడదీయరాని బంధం ఏర్పడిందన్నారు. వారి కష్టసుఖాలలో తోడుగా ఉంటానని వాసుపల్లి తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పచ్చురపల్లి రాము, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రవీంద్ర భారతి , సౌత్ కల్చరల్ వింగ్ అధ్యక్షుడు సూర్య నాయుడు మహిళా నాయకులు హేమ , కొల్లు సత్యవతి శ్రీనివాసరా వు సీనియర్ నాయకులు, మత్స్యకార నాయకుడు చోడీపల్లి శివకుమార్, బుర్లు చిన్న ,హరి, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవ ప్రారంభ వారోత్సవాలు.





**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 02 పెన్ పవర్.** మండలంలో గల లోవముఠా ప్రాంతమైన గౌరడ గ్రామంలో గిరిజన ఆదివాసి వారోత్సవాలు శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే లక్ష్మణ మూర్తి ఆధ్వర్యంలో గిరిజన ఐక్యత జెండాను ఎగురవేసి నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆదివాసి జాగృతి సెక్రెటరీ, కోలక,లక్ష్మణమూర్తి మాట్లాడుతూ. ఈనెల 9న గుమ్మలక్ష్మీపురంలో ఆదివాసి మండలాలు ఐక్యంగా ఆదివాసి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వైటిసి లో జరగబోయే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నేటి నుండి ఉత్సవాలు ప్రారంభిస్తూ దీనిలో భాగంగానే ఆదివాసీలు సాంస్కృతి,సాంప్రదాయాలు,ఆచారాలు,నాగరికత ప్రపంచ స్థాయికి ఉట్టిపడేలా రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవం ను 1994లో ఐక్యరాజ్యసమితి గుర్తించిందని అప్పటినుండి ఇప్పటివరకు ఈ ఆదివాసి వారోత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు.ముఖ్యంగా లోవముఠా గిరిజన యువతకు విద్యావంతులకు పల్లె పల్లెకు ప్రపంచ ఆదివాసి దినోత్సవను అవగాహన కల్పించుటకు.ఈ కార్యక్రమం నిర్వహించామని. అలాగే గిరిజనులకు జీవనాడి బ్రహ్మాస్త్రం జీవో నెంబర్ 3 రద్దు ఆదివాసులకు తీరని లోటు నూతన జీవో అమలు కోసం, 1/70 చట్టం, పిసా చట్టం అవగాహన విధివిధానాలు, యువత ఉద్యోగ ఉన్నత చదువులను మంచి మార్గాలు ప్రస్తుతం సామాజిక స్థితిగతులు ఆదివాసీలపై జరుగుతున్న ఆకృత్యాలను నలుమూలల నుండి వచ్చిన పల్లె ఆదివాసులకు వివరిస్తూ ఆదివాసి చట్టాల హక్కులు పరిరక్షణ కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమానికి. పార్వతీపురం మన్యం జిల్లా అన్ని గిరిజన సంఘాల నాయకులు:ఎం రమణ గిరిజన సంఘం,ట్రెజరర్.శ్రీను, ఉపాధ్యక్షులు.తిరుపతి, జాయింట్ సెక్రెటరీ.భూషణ్, ఉత్సవ కమిటీ.పి శ్రీను,ఆదివాసి కమిటీ అధ్యక్షులు.మరియు గ్రామ సర్పంచులు.పిసా అధ్యక్షులు. యువతి యువకులు. కళాకారులు. పాల్గొన్నారు.

# బాలికను గంటల వ్యవధిలోనే ఇంటికి చేర్చిన పోలీసులు

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్





**క్రైమ్ బ్యూరో పెన్ పవర్ విజయనగరం ఆగస్టు 2.** :మహిళలు, బాలల భద్రతకు జిల్లా పోలీసుశాఖ ప్రాధాన్యత కల్పిస్తుందని, అదృశ్యమైన బాల, బాలికలను కనుగొనేందుకు ప్రత్యేక శ్రద్ధ కనబరు స్తూ, రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశా లతో 'ఆపరేషను ట్రేస్' కార్యక్రమాన్ని చేపట్టిం దని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఇందులో భాగంగా గజపతినగరం పురిటిపెంట నుండి అదృశ్యమైన బాలికను గంటల వ్యవధి లో ట్రేస్ చేసి, ఆమె తల్లికి ఆగస్టు 1న అప్పగిం చామని జిల్లా ఎస్పీ తెలిపారు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – మహిళలు, బాలబాలిక ల భద్రతకు జిల్లా పోలీసుశాఖ ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నదన్నారు. బాలికలపై అఘాయిత్యాలను నియంత్రించుటకు జిల్లాలో వివిధ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, తమను తాము రక్షించుకొనేందుకు

అవసరమైన సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ను నేర్పిస్తున్నామన్నారు. అదే విధంగా గతంలో అదృశ్యమైన మహిళలు, బాలికల ఆచూకీ కనుగొనేందుకు ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టామని, రాష్ట్ర డిజిపి గారి ఆదేశాలతో 'ఆపరేషన్ ట్రేస్' కార్యక్రమాన్ని చేపట్టామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.ఈ 'ఆపరేషన్ ట్రేస్' కార్య క్రమంలో భాగంగా గజపతినగరం మండలం మరుపల్లి ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 15సం.ల బాలిక తన ఇంటి నుండి అదృశ్యమైనట్లుగా వచ్చిన ఫిర్యాదు మేరకు గజపతినగరం పోలీసులు మిస్సింగు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారన్నారు. బాలిక ఆచూకీని కనుగొనేందుకు ఉన్నతాధి కారుల ఆదేశాలతో గజపతినగరం సిఐ జి.ఎ.వి. రమణ ప్రత్యేకంగా మూడు బృందాలను ఏర్పాటు చేసారన్నారు. బాలిక ఫోటోను ఈ బృందాలకు అప్పగించి, ట్రేస్ చేసేందుకు చర్యలు చేపట్టి, పురిటిపెంట ప్రాంతంలోని పలు సిసి ఫుటేజులను పరిశీలించి, బాలిక మరుపల్లి వైపు వెళ్ళుతున్నట్లుగా గుర్తించి, గంటల వ్యవధిలోనే బాలిక ఆచూకీని కనిపెట్టి, బాలిక తల్లికి అప్పగించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.బాలిక ఆచూకీని గంటల వ్యవధిలోనే ట్రేస్ చేసి, బాలికను కుటుంబ సభ్యులకు అప్పగించుటలో క్రియాశీలకంగా పని చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

# రూ.11 కోట్లు స్వాధీనంలో సిట్ ప్రొసీజర్స్ పాటించలేదు

**పట్టుబడిన కరెన్సీ నోట్లను ఎందుకు రికార్డు చేయలేదు?**

**తాజాగా ఏసీబీ కోర్ట్ ఆదేశాలతో సిట్ అధికారుల్లో కలవరం**

**వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు ఎం.మనోహర్‌రెడ్డి**

**తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు ఎం.మనోహర్‌రెడ్డి**

**ప్రతి కరెన్సీ నోట్ నెంబర్‌ను రికార్డు చేయాలని కోర్ట్ ఆదేశం**

**బ్యాంక్‌లో ప్రత్యేకంగా ఈ కరెన్సీని ఉంచాలన్న కోర్ట్**

**ప్రారంభం నుంచి లిక్కర్ స్కాంలో సిట్ దర్యాప్తుపై అనుమానాలు**

**వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు ఎం.మనోహర్‌రెడ్డి ఆగ్రహం**

**తాడేపల్లి:** ప్రభుత్వం సృష్టించిన లిక్కర్ స్కాంలో తాజాగా పట్టుబడినట్లు చెబుతున్న రూ.11 కోట్లు స్వాధీనం విషయంలో సిట్ అధికారులు వ్యవహరించిన తీరుపై అనేక అనుమానాలు కలుగుతున్నాయని వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు ఎం.మనోహర్‌రెడ్డి మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈ సొమ్ముకు, లిక్కర్ స్కాంకు సంబంధాన్ని చూపించడంలో సిట్ అధికారులు పంచనామా రికార్డులో సరైన ప్రొసీజర్స్‌ను పాటించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేని స్కాంలో ఆధారాలను సృష్టించే క్రమంలో సిట్ అధికారులు తప్పుపై తప్పు చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌లో సిట్ స్వాధీనం చేసుకున్న సొమ్ముకు సంబంధించి కరెన్సీ నెంబర్లను రికార్డు చేయాలని, ఆ డబ్బును బ్యాంక్‌లో మిగిలిన కరెన్సీతో కలపకుండా ప్రత్యేకంగా ఉంచాలంటూ ఏసీబీ కోర్ట్ ఉత్తర్వులు జారీ చేయడంతో సిట్ అధికారుల్లో కలవరం మొదలైందని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే...

హైదరాబాద్‌లోని సులోచనా ఫార్మ్ ఫాంహౌస్ లో 2024 జూన్‌లో రాజ్ కసిరెడ్డి దాచిపెట్టిన లిక్కర్ స్కాంకు సంబంధించిన పదకొండు కోట్ల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లుగా సిట్ అధికారులు ప్రకటించారు. పట్టుబడిన నగదును కోర్ట్‌కు సమర్పించారు. సిట్ ఆరోపణలపై ఈ కేసులో నిందితుడుగా ఉన్న రాజ్ కసిరెడ్డి ఈ సొమ్ము తనకు చెందినది కాదని న్యాయస్థానానికి స్పష్టం చేశారు. సదరు ఫాం హౌస్ యజమానులుగా ఉన్న తీగల విజయేందర్‌రెడ్డికి ఇంజనీరింగ్ కాలేజీలు, దేశ వ్యాప్తంగా డయాగ్నసిస్ సెంటర్లు, హాస్పటల్స్ ఉన్నాయి, వారికి వందల కోట్ల రూపాయల టర్నోవర్ చేసే వ్యాపారాలు ఉన్నాయి, వారు తనకు బినామీలు అని సిట్ ఆరోపించడం అన్యాయమంటూ ఆయన కోర్ట్ దృష్టికి తీసుకువచ్చారు. నలభై అయిదేళ్ళకు పైగా వారు వ్యాపారాలు నిర్వహిస్తుంటే, నలభై ఏళ్ళ వయస్సు ఉన్న నాకు వారు బినామీలు అని చెప్పడం ఎంత వరకు సమంజసమని రాజ్ కసిరెడ్డి ప్రశ్నించారు. వారి ఆస్తులను కూడా నావిగా చిత్రీకరించడం బాధాకరణమని తన ఆవేదనను న్యాయస్థానం ముందుంచారు.



**సిట్ బృందం నిబంధనలను పాటించలేదు:**

హైదరాబాద్‌లో పట్టుబడిన రూ.11 కోట్లు కూడా వరుణ్‌కుమార్ అనే వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు పట్టుకున్నామని సిట్ అధికారులు చెబుతున్నారు. లిక్కర్ స్కాంపై 23.9.2024న ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. వరుణ్ కుమార్ అనే వ్యక్తిపై 21.12.2024న కేసు నమోదు చేశారు. విట్‌నెస్ కింద నోటీస్ ఇచ్చి వాగ్మూలం నమోదు చేశారు. దీనినే కోర్ట్‌కు సమర్పించారు. దీనిలో తీగల విజయేందర్‌రెడ్డి, తీగల బాల్ రెడ్డిని కూడా 17.4.2025న సాక్షులుగా పిలిచి స్టేట్‌మెంట్ తీసుకున్నారు. ఆరోజు విచారించిన దర్యాప్తు అధికారులే నేటికీ సిట్ లో కొనసాగుతున్నారు. ఆనాడు విచారణ సందర్భంగా ఈ డబ్బు విషయం ఎక్కడా సిట్ రికార్డుల్లో ప్రస్తావించలేదు. అదే దర్యాప్తు అధికారి వరుణ్ కుమార్‌ను విచారిస్తే ఈ సొమ్ము బయటపడిందని తాజాగా చెప్పడం వెనుక కుట్ర కోణం ఉంది. గతంలో అదే వ్యక్తులను విచారించినప్పుడు ఈ డబ్బు ప్రస్తావన ఎందుకు రాలేదు.? హటాత్తుగా రాజ్ కసిరెడ్డి బెయిల్ విచారణ దశలో ఉండగా ఎలా బయటపడింది? పద్నాలుగు ఏ4 కాగితాలు పెట్టే బాక్స్‌ల్లో కొత్తకొత్త నోట్లతో ఈ సొమ్ము దొరికింది. ఏసీబీ కేసుల్లో ఎవరినైనా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న సందర్భాల్లో ప్రతి నోట్‌పైనా ఉన్న నెంబర్‌ను రికార్డు చేస్తారు. వాటిని కోర్ట్‌కు సమర్పిస్తారు. కానీ ఈ కేసులో పట్టుబడిన పదకొండు కోట్ల రూపాయలకు చెందిన కరెన్సీ నోట్ నెంబర్లను ఎందుకు నోట్ చేయాలేదు? వీడియో ఫుటేజీని ఎందుకు రికార్డు చేయలేదు? అలాగే సులోచనా ఫార్మ్ ఫాంహౌస్‌లో 2024 నుంచి సిసి కెమేరా ఫుటేజీని ఎందుకు సేకరించలేదు? దీనిపైన ప్రజల్లో అనేక అనుమానాలు కలుగుతున్నాయి. ఈ కేసులో నిందితులకు బెయిల్ రానివ్వకుండా చేయడానికి చేస్తున్న కుట్ర అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ఆ కరెన్సీ విషయంలో సిట్ ఎందుకు కంగారు పడుతోంది..?

విజయేందర్ రెడ్డిని బెదిరించి వారికి చెందిన వ్యాపార సంస్థల నుంచి తెచ్చిన డబ్బును పట్టుకున్నారా లేక ప్రభుత్వమే ఒక ప్లాన్ ప్రకారం ఆ సొమ్మును సమకూర్చి కేసును పక్కదోవ పట్టిస్తోందా? అనే అనుమానాలు ఉన్నాయి. రాజ్ కసిరెడ్డి కోర్ట్‌లో మాట్లాడుతూ ఆ పదకొండు కోట్లు నేనే నా చేతితో ఇచ్చాను అని చెబుతున్నారు, ఆ సొమ్ముకు సంబంధించిన ఫింగర్ ప్రింట్స్‌ను రికార్డు చేయండి, ఆ కరెన్సీ ఏ సమయంలో ఆర్బీఐ ముద్రించారో దాని నెంబర్లపై దర్యాప్తు చేయించాలని కోర్ట్‌కు విన్నవించారు. దీనిపై కోర్ట్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రతి కరెన్సీ నోట్‌ను గుర్తించి పంచనామా నివేదికలో రికార్డు చేయాలని ఆదేశించింది. బ్యాంకుకు జమ చేసి ఉంటే, మిగిలిన కరెన్సీతో కలపకుండా ప్రత్యేకంగా ఉంచాలని కూడా ఆదేశించింది. బ్యాంక్ వద్ద పోలీసులు రాత్రి నుంచే భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. రాత్రే బ్యాంకుకు జమ చేసినట్లుగా కూడా తెలుస్తోంది. ఆ కరెన్సీపై విచారణ జరిగితే నిజాలు బయటకు వస్తాయని సిట్ అధికారులు కంగారు పడుతున్నారా? వాటి విషయంలో సిట్ బృందం వ్యవహరిస్తున్న తీరు అనేక అనుమానాలకు తావిస్తోంది.

# మణీంద్రం ఎంపీటీసీ ఉప ఎన్నికను నిలుపుదల చేయాలి

**ఈసీని కలిసి విజప్తి చేసిన వైయస్ఆర్‌సీపీ ప్రతినిధిబృందం**

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ని కలిసిన అనంతరం విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు**

**వైయస్ఆర్‌సీపీ అభ్యర్థి నుంచి నామినేషన్ పత్రాలు లాక్కున్న టీడీపీ గూండాలు**

**దళిత మహిళ శ్రీదేవిని నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారు**

**సీఎం చంద్రబాబు ప్రాతినిథ్యం వహించే కుప్పం నియోజకవర్గంలో ఘటన**

**దౌర్జన్యాన్ని అడ్డుకోకుండా చోద్యం చూస్తూ కూర్చున్న పోలీసులు**

**ఈ ఘటనపై ఎస్ఈసీకి ఫిర్యాదు చేసిన వైయస్ఆర్‌సీపీ నాయకులు**

**విజయవాడ:** చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం లోని మణీంద్రం ఎంపీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా టీడీపీ గూండాలు వ్యవహరించిన తీరుపై రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు వైయస్ఆర్‌సీపీ ప్రతినిధి బృందం ఫిర్యాదు చేసింది. వైయస్ఆర్‌సీపీ నాయకులు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణుల నాయకత్వంలో పార్టీ ప్రతినిధులు విజయవాడలో ఎన్నికల కమిషనర్‌ను కలిసి మణీంద్రంలో జరిగిన దౌర్జన్యాలను వివరించారు. వైయస్ఆర్‌సీపీకి చెందిన అభ్యర్థి శ్రీదేవితో కనీసం నామినేషన్ కూడా వేయనివ్వకుండా భీభత్సం సృష్టించారని, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కమిషన్ కార్యాలయం బయట మీడియాతో మాట్లాడారు.

**చంద్రబాబు పాలనలో మహిళలకు రక్షణ లేదు: ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి**

ప్రజాస్వామ్యంపై అపారమైన గౌరవం ఉన్నట్టు, మహిళల మీద అపరిమితమైన గౌరవ మర్యాదలు చూపుతున్నట్టు సీఎం చంద్రబాబు పదే పదే ప్రచారం చేసుకుంటారు. కానీ ఎక్కడా చేతల్లో చూపించరు. సొంత నియోజకవర్గంలో మహిళల మీద దాడులు జరుగుతున్నా, మహిళలు అవమానాలకు గురవుతున్నా ఆయన పట్టించుకోరు. సీఎం చంద్రబాబు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం మణీంద్రం అనే స్థానానికి ఉప ఎన్నిక కోసం నామినేషన్ కార్యక్రమం జరిగింది. ఈ స్థానం నుంచి గెలిచిన శాంతకుమారి అనే వైయస్ఆర్‌సీపీ అభ్యర్థి చనిపోవడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. మా పార్టీ తరఫున ఆమె సోదరి శ్రీదేవిని అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి వెళ్తుంటే టీడీపీ గూండాలు ఆమె చేతిలో ఉన్న బ్యాగును లాక్కుని అందులోని నామినేషన్ పత్రాలను లాగేసుకున్నారు. ఇదంతా పోలీసుల సమక్షంలోనే జరుగుతున్నా పోలీసులు కనీసం పట్టించుకోలేదు. కనీసం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లినా ఫిర్యాదు స్వీకరించలేదు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే ఈ విధంగా వ్యవహరిస్తే ప్రజలు ఎక్కడికి వెళ్లాలి..? ఇదేనా చంద్రబాబు చెప్పే ప్రజాస్వామ్య విలువలు పాటించడం..? కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ఏడాది కాలంగా జరిగిన ఉప ఎన్నికల్లో జరుగుతున్న అరాచకాలపై ఎన్నోసార్లు ఎన్నికల కమిషన్‌కి ఫిర్యాదు చేయడం జరిగింది. మణీంద్రం ఎంపీటీసీ స్థానానికి ఎన్నికలను నిలుపుదల చేయాలని వైయస్ఆర్‌సీపీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. రెండు రోజుల క్రితం కూడా ఈసీని కలిసి ఆన్‌లైన్‌లో నామినేషన్ వేసేలా అవకాశం ఇవ్వాలని, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించాలని ఈసీని కోరాం. కానీ ఏవీ అమలు కావడం లేదు. బీహార్ లో ఉన్న రౌడీరాజ్యం ఏపీలో అమలవుతోంది. కొంతమంది అధికారులు చట్టాలను ఉల్లంఘించి అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. వీరంతా భవిష్యత్తులో తప్పకుండా మూల్యం చెల్లించుకోక తప్పదని వైయస్ఆర్‌సీపీ తరఫున హెచ్చరిస్తున్నాం. చట్టాన్ని ఉల్లంఘించే అధికారుల పేర్లు మా డిజిటల్ లైబ్రరీలో నమోదు చేస్తున్నాం.



**పోలీసుల సమక్షంలోనే నామినేషన్ పత్రాలు లాక్కున్నారు: మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు**

స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ని మరోసారి కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది. స్థానిక సంస్థలకు జరుగుతున్న ఉప ఎన్నికల్లో కూటమి నాయకులు చేస్తున్న దౌర్జన్యాలను వివరిస్తూ రెండు రోజుల క్రితమే రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కి ఫిర్యాదు చేశాం. ప్రతిపక్షాలకు చెందిన అభ్యర్థులను కనీసం నామినేషన్ కూడా వేయనీయకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఎన్నికలు పారదర్శకంగా జరిగే వాతావరణం కనిపించడం లేదని, ప్రజలు స్వేచ్ఛగా ఓటేసే పరిస్థితులు లేవని ముందస్తుగానే ఈసీ దృష్టికి తీసుకెళ్లాం. మా అనుమానాలన్నీ నిజమయ్యేలా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం మణీంద్రం ఎంపీటీసీ స్థానానికి జరిగే ఉప ఎన్నికల్లో శ్రీదేవి అనే దళిత మహిళ నామినేషన్ వేయడానికి వెళ్తుండగా టీడీపీ గూండాలు దాడి చేసి ఆమెను అడ్డుకోవడమే కాకుండా ఆమె బ్యాగులో ఉన్న ఆమె నామినేషన్ పత్రాలను కూడా లాక్కున్నారు. ఇదంతా పోలీసుల సమక్షంలోనే జరగడం సిగ్గుచేటు. పోలీసు యంత్రాంగం మొత్తం అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తోంది. దీనిపై ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్లినా పోలీసులు పట్టించుకోలేదు. ఎన్నికల కమిషన్‌ను కలిసిన వారిలో విజయవాడ మేయర్ భాగ్యలక్ష్మి, పార్టీ కార్యదర్శులు అంకంరెడ్డి నాగ నారాయణమూర్తి, మస్తాన్ వలీ, ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు పానుగంటి చైతన్య తదితరులు ఉన్నారు.